విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
అనుభవం ఉన్న విలేకరులు కావలెను..
తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు
అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై
పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే
సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో
సంచలనం సృష్టిస్తున్న
విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో
గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను.
ఆసక్తి ఉన్న వారు వెంటనే
సం॥ సెల్ నెం: 97003 70499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు శనివారం 01-03-2025 సంపుటి : 11 సంచిక : 49 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్..



ఏపీ 2025-26 వార్షిక బడ్జెట్‌కు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సీఎం కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర మంత్రివర్గ భేటీ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ పత్రాలను అందజేశారు. ఆ తర్వాత ఆ బడ్జెట్‌కు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.మొత్తం రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్‌ను (ంఖ ఃబీటణవబి 2025) రూపొందించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఇందులో వ్యవసాయానికి రూ.48,340 కోట్లు, వయబులిటీ గ్యాఫ్ ఫండ్ రూ.2 వేల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎస్సీల గృహ నిర్మాణానికి రూ.50 వేలు, ఎస్టీల గృహ నిర్మాణానికి రూ.70 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. మరోవైపు ఎన్టీఆర్ వైద్య భరోసాకు రూ.31,613 కోట్లు కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు.ఏ శాఖకు ఎంత కేటాయించారంటే..పాఠశాల విద్యకు రూ.31,806 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.వైద్యారోగ్య శాఖకు రూ.19,260 కోట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.18,848 కోట్లు జలవనరుల అభివృద్ధికి రూ.18,020 కోట్లు మున్సిపల్ అండ్ పట్టణాభివృద్ధికి రూ.13,862 కోట్లు విద్యుత్ శాఖకు రూ.13,600 కోట్లు వ్యవసాయానికి రూ.11,636 కోట్లు సాంఘిక సంక్షేమానికి రూ.10,909 కోట్లు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు రూ.10,619 కోట్లు రవాణా శాఖకు రూ.8,785 కోట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ స్కాలర్‌షిప్పులకు రూ.3,377 కోట్లు పురపాలక శాఖకు రూ.13,862 కోట్లు, స్వచ్ఛ ఆంధ్ర కోసం రూ.820 కోట్లు ఐటీ, ఎలక్ట్రానిక్స్ రాయితీలు రూ.300 కోట్లు ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు మనబడి పథకం కోసం రూ.3,486 కోట్లు తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు రోడ్ల నిర్మాణం, మరమ్మతులు రూ.4,220 కోట్లు బాల సంజీవని పథకం కోసం రూ.1,163 కోట్లు పోర్టులు, ఎయిర్‌పోర్టుల కోసం రూ.605 కోట్లు చేనేత, నాయీ బ్రాహ్మణుల ఉచిత విద్యుత్‌కు రూ.450 కోట్లురూ.101 కోట్లుఎన్టీఆర్ భరోసా పెన్షన్లు రూ.27,518 కోట్లు అన్నదాత సుఖీభవకు రూ.6,300 కోట్లు పోలవరం కోసం రూ.6,705 కోట్లు జల్‌జీవన్ విషన్‌కు రూ.2,800 కోట్లు వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు అల్పసంఖ్యాక వర్గాలకు రూ.5,434 కోట్లు మహిళా శిశు సంక్షేమం, వృద్ధులు, దివ్యాంగుల కోసం రూ.4,332 కోట్లు వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు ఆర్ అండ్ బీకి రూ.8,785 కోట్లు యువజన, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.3,486 కోట్లు రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు రూ.500 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి రూ.300 కోట్లు ఎంఎ, ఎమెల కోసం రూ.210 కోట్లు దీన్‌దయాళ్ అంత్యోదయ యోజనకు రూ.745 కోట్లు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10కోట్లు ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి రూ.62 కోట్లు ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ. 11,314 కోట్లు మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌కు రూ.400 కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు.రాజధాని ప్రాజెక్టులను మళ్లీ పట్టాలెక్కిస్తున్నట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి మళ్లీ గాడిలో పడిందన్నారు. అన్ని రంగాలు మళ్లీ బలం పుంజుకుంటున్నాయని చెప్పారు. సేవల రంగంలో 11.7 శాతం వృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. పెన్షన్లను రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, దీపం పథకం ద్వారా అర్హులకు 3 ఉచిత సిలిండర్లు, 204 అన్న క్యాంటీన్లను ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ.20 వేలు, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు, రూ.25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా కల్పించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

## ఏపీ శాసనసభలో 2025- 26 బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన మంత్రి పయ్యావుల



అమరావతి, ఫిబ్రవరి 28: 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ఉదయం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ.. ఆర్థిక విధ్వంసకర పరిస్థితుల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఎంతో క్లిష్టతరం. గత ప్రభుత్వం ప్రతీ శాఖలోనూ ఆర్థిక అరాచకం చేసిందని తెలిపారు. ఆయా శాఖల్లో లెక్కలను కొలిక్కి తీసుకొచ్చేందుకు చాలా సమయమే పట్టిందన్నారు. గత ప్రభుత్వ అరాచకాలను స్వయంగా నీతి ఆయోగ్ తన నివేదికలో వెల్లడించిందన్నారు. ఏపీ రుణ సామర్థ్యాన్ని సున్నాకు తీసుకువచ్చారని.. రాష్ట్రానికి అప్పు తీసుకునే పరిస్థితి లేదని నీతి ఆయోగ్ తెలిపిందన్నారు. దేశం మొత్తంలో అప్పు తీసుకునే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందన్నారు. ఈ పరిస్థితిల్లో బడ్జెట్ విషయంలో సీఎం చంద్రబాబు (అఓ అప్రజీనిటతీజీఎజీఎబీ) చెప్పిన మాటలే మార్గదర్శకంగా నిలిచాయన్నారు. అనుదాడిలో విధ్వసమైన హిరోషిమా నగరం లేచి నిలబడగా లేనిది ఆర్థిక విధ్వంసం జరిగిన ఏపీని తిరిగి నిలబెట్టలేమా అన్న సీఎం మాటల స్ఫూర్తితో ఈ బడ్జెట్ రూపొందిందని తెలిపారు.గత ఏడాది ఎన్డీయే కూటమిపై ప్రజలు విశ్వాసం ఉంచి నవశకానికి నాందిపలికారన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ అపూర్వ తీర్పుతో రాష్ట్రాన్ని సరైన మార్గంలో నడిపించి, వారి ఆకాంక్షలను నెరవేర్చే గురుతర బాధ్యతలను మా ప్రభుత్వానికి అప్పగించారన్నారు. ఏకపక్ష తీర్పు బ్రాండ్ ఆంధ్రా పునర్నిమానంలో నిబద్ధతకు పునరుత్తేజాన్ని ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో సామాన్యుల ప్రశాంతంగా బతకలేని భయానక, అభద్రత వాతావరణాన్ని సృష్టించిందన్నారు. గత పాలనంతా నిర్లక్ష్యం, విధ్వంసం, భావితరాల భవిష్యత్ నాశనంగా వర్ణించవచ్చు. రాష్ట్ర విభజన తర్వాత ప్రజలు ఎంతో శ్రమకోర్చి ముందడుగేశారు. విభజన తర్వాత ఎన్ని ఇబ్బందులు ఎదురైనా 2014-19 మధ్య కాలంలో రాష్ట్రం మునుపెన్నడూ చూడని రెండంకెల వృద్ధిని సాధించిందన్నారు.2019లో పరిస్థితి ఇదీ...2019లో వచ్చిన వైసీపీ సర్కార్ రాష్ట్ర పురోభివృద్ధికి అడ్డుకట్ట వేసింది. వైసీపీ చర్యలతో రాష్ట్ర అభివృద్ధి పురోగమనబాట నుంచి తిరోగమన బాట పట్టింది. ప్రజాస్వామ్య వ్యవస్థలు దెబ్బతిన్నాయి, పరిశ్రమలను రాష్ట్రం నుంచి తరిమేశారు, యువత దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలైంది.

## రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయమే ఆధారం



**రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్**
**వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు**
**స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు**
**వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రి అచ్చన్నాయుడు**


అమరావతి, ఫిబ్రవరి 28: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం నాడు అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దీనిని సభలో ప్రవేశపెట్టారు. ఇందులో రైతులకు శుభవార్త చెప్పారు. మొత్తం రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. ఆయా రంగాలకు భారీగా కేటాయింపులు చేసింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి వ్యవసాయమే ఆధారమని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు. వికసిత్ భారత్‌కు అనుసం ధానంగా ఏపీ పురోభివృద్ధి ఉంటుందన్నారు. సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలనేదే లక్ష్యంగా చెప్పారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి దోహదపడేది వ్యవసాయ రంగమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.ప్రధాన వనరైన వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంగా గుర్తించామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రైతులను స్థితిమంతులుగా చూడాలని ఆకాంక్షిస్తూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ 2047కు అనుసంధానంగా ఏపీని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వెల్లడించారు.గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.120 కోట్ల విత్తన రాయితీ చెల్లించామని అసెంబ్లీ వేదికగా మంత్రి ప్రకటించారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామన్నారు.

## భవిష్యత్తులో ఏపీలో రాబోయే మార్పులు చెప్పిన పవన్

అమరావతి, ఫిబ్రవరి 28: 2025-26 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో ఈ బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అమరావతిలో స్వయంగా స్పందించారు. ఈ బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా.. అభివృద్ధికి బాటలు వేసేదిగా ఈ బడ్జెట్ ఉందని ఆయన అభివర్ణించారు.ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు.. మూల ధన వ్యయాన్ని రూ.40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయిందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, శాఖలకు తగిన కేటాయింపులు, సంక్షేమ ఫలాలపై తగిన దూరదృష్టితో ముందుకు వెళు_న్న సీఎం చంద్రబాబు నాయుడికి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీని అలా వదిలేస్తే అందరం మునుగుతాం

అమరావతి: ఆర్థిక కష్టాలు ఉన్నా జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయడు వ్యాఖ్యానించారు. పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ఇవాళ(శుక్రవారం) ఏపీ అసెంబ్లీ కమిటీ హాల్లో టీడీఎల్పీ సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలసేపు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో పార్టీ కేడర్‌కు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ భేటీకి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి రావాలనే పట్టుదలతో ఈ రోజు నుంచే కష్టపడి పని చేయాలని కేడర్‌కు సీఎం చంద్రబాబు సూచించారు.రాబోయే ఎన్నికల్లో మీరందరూ మళ్లీ గెలవాలని



అన్నారు. నాయకుల పని తీరుపై తాను ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పిస్తున్నానని చెప్పారు. తాను త్వరలో నేతలు, కార్యకర్తలను పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడుతానని అన్నారు. కేడర్ పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని అలా వదిలేస్తే అందరం మునుగుతామని హెచ్చరించారు. అందుకనే పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులపై దృష్టి పెట్టాలని చెప్పారు. అందరినీ కలుపుకొని వెళ్తేనే ముందుకెళ్లగలుగుతామని అన్నారు. దెబ్బతిన్న రోడ్లను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని చీఫ్ విప్ ఆంజనేయులు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి కోరారు. ఆర్థిక పరిస్థితి ఆధారంగా ఎప్పుడు నిర్ణయం తీసుకోవాలో తాను చూస్తానని సీఎం చంద్రబాబు చెప్పారు.

## ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్లపై కొరడా.. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై అమిత్‌షా సమీక్ష




న్యూఢిల్లీ: దేశరాజధానిలో ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్ల సమస్యపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా (ంఎతిబి గాష్ట్రజీష్ట్ర) ఆదేశించారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై శుక్రవారంనాడిక్కడ జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఆయన సమీక్షించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, హోం మంత్రి ఆశిష్ సూద్, సీనియర్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర హోం శాఖ కార్యదర్శి, ఐబీ చీఫ్, ఎంహెచ్‌ఏ సీనియర్ అధికారులు సైతం పాల్గొన్నారు. దేశంలోకి బంగ్లాదేశ్, రోహింగ్యా చొరబాటుదారులకు సహకరించే నెట్‌వర్క్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అమిత్‌షా ఆదేశించారు.-ఢిల్లీలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంచనాలకు అనుగుణంగా సత్వర అభివృద్ధి, సురక్షిత ఢిల్లీ దిశగా రెట్టించిన వేగంగా పనిచేయాలని అమిత్‌షా ఆదేశించారు.-దేశంలో బంగ్లాదేశీ, రోహింగ్యా చొరబాటుల అక్రమ ప్రవేశానికి డాక్యుమెంట్లు సృష్టించి, ఇక్కడే ఉండేలా సహకరిస్తున్న నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం మోపాలి.

# కుంభమేళలో 65 కోట్ల మంది...



లక్నో, ఫిబ్రవరి 28, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహా కుంభ్‌నగర్‌లో నిర్వహించిన మహా కుంభమేళా ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళాను యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం.. చిన్న చిన్న ఆటంకాలు మినహా ఘనంగా పూర్తి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా రికార్డు సృష్టించిన ఈ ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు 65 కోట్లకుపైగా మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ సంఖ్య.. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, చైనాల తర్వాత ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు ఈ 65 కోట్లకుపైగా మంది భక్తులు.. ప్రయాగ్‌రాజ్ వచ్చారని.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఎలా లెక్కించింది అనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.మహా కుంభమేళా నిర్వహణలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను యూపీ ప్రభుత్వం విస్తృతంగా ఉపయోగించింది. 4 వేల ఎకరాల

## ఎలా లెక్కించారంటే..

వైశాల్యంలో 2750 సీసీ కెమెరాలను 24 గంటలు పనిచేశాయి. వాటిలో 250 ఏఐ ఆధారిత కెమెరాలు ఉన్నాయి. ఇవన్నీ సమాచారాన్ని కమాండ్ సెంటర్ కు నిరంతరం అందించాయి. ఎంతమంది వస్తున్నారు,పార్కింగ్ స్థలంలో వాహనాలు సంఖ్య, కూడళ్లలో రద్దీ పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు.అయితే మహా కుంభమేళాకు భక్తులు వచ్చే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐతో కూడిన సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. వీటి వల్ల రోజువారీగా మహా కుంభమేళాకు ఎంత మంది భక్తులు వచ్చారు అనేది లెక్కించారు. కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్యను కచ్చితంగా లెక్కించడానికి ఏఐని ఉపయోగించినట్లు డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ వెల్లడించారు. అయితే ఈ ఏడాది జనవరి 13వ తేదీన ప్రారంభం అయిన మహా కుంభమేళా 45 రోజుల పాటు సాగి.. బుధవారం(ఫిబ్రవరి 26) మహా శివరాత్రి సందర్భంగా ముగిసింది. కానీ రద్దీగా గుంపులు గుంపులుగా ఉండే జనాన్ని లెక్కించేందుకు ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించడం ఏడాది ముందు నుంచే ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ఈ ఏఐ ద్వారా , జన సాంద్రతను అంచనా వేయడానికి 2024 మాఘ మేళా నుంచే వీడియో ఫుటేజ్‌పై ట్రైనింగ్ చేసినట్లు పేర్కొన్నారు.ఇక మొట్టమొదటిసారి అండర్ వాటర్ డ్రోన్లను అధికారులు.. ఈ మహా కుంభమేళాలో ఉపయోగించారు. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ఈ అండర్ వాటర్ డ్రోన్లు ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ ఏఐ కెమెరాలను మహా కుంభమేళా జరిగే మహా కుంభ్ నగర్ మొత్తం ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేట్ ట్రాన్స్‌ఫర్ కోసం ఆ కెమెరాలన్నింటిని ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా సెంట్రల్ సర్వర్లకు లింక్ చేశారు.ఈ క్రమంలోనే ఆ వీడియో ఫుటేజీని ప్రాసెస్ చేయడానికి రెండు

ఏఐ మోడల్స్ కలిసి పనిచేశాయి. అందులో ఒకటి మొత్తంగా జనసాంద్రత ఎంత ఉందో అంచనా వేయడానికి.. మరో ఏఐ మోడల్.. గుంపులోని ప్రతీ ఒక్కరి కదలికలను ట్రాక్ చేయడానికి ఉపయోగించారు. ప్రత్యేకంగా రూపొందించిన అల్గారిథమ్ ద్వారా కెమెరాల్లో రికార్డ్ అయిన రా డేటాను ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సేకరించిన డేటాతో పోల్చి ప్రాసెస్ చేశారు. ఆ తర్వాత తుది సమాచారాన్ని ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన డ్యాష్ బోర్డ్‌పై డిస్ ప్లే చేశారు.అయితే ఈ ఏఐ వ్యవస్థ రెండింటిపై ఆధారపడి భక్తులను లెక్కించింది. ప్రత్యేకమైన జోన్లను స్కాన్ చేసి.. ఒక్కో ఫ్రేమ్‌లో ఉన్న వ్యక్తుల సంఖ్యను విశ్లేషించి.. రియల్ టైమ్ క్రౌడ్ పరిమాణాన్ని అంచనా వేయడానికి వివిధ రకాల కెమెరాల నుంచి ఇన్‌పుట్‌లను తీసుకుని క్రౌడ్ డెన్సిటీ మ్యాప్‌లను సృష్టించింది. ఇక మరొకటి ఏంటంటే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద కెమెరాలను ఉపయోగించి ప్రతి వ్యక్తి గుర్తించడం. ఈ గణాంకాలను పోలీసులు, అధికారులు, నిపుణులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ.. తొక్కిసలాటలు, బారికేడ్లను దాటుకుని పోవడం, రద్దీని నియంత్రించడం, భద్రతా ఉల్లంఘనలను గుర్తించడం చేశారు.

# లోకల్ కే 85 శాతం

## క్లారిటీ ఇచ్చిన తెలంగాణ సర్కార్

హైదరాబాద్, ఫిబ్రవరి 28, )ఇంజినీరింగ్ సహా ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. స్థానికతపై క్లారిటీ ఇచ్చింది. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి అయిన నేపథ్యంలో స్థానికత కోటాను సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఉత్తర్వులు ఇచ్చారు.ఇంజినీరింగ్ కోర్సులతో పాటు వృత్తివిద్య కోర్సుల్లో 85 శాతం సీట్లను తెలంగాణ స్థానిక విద్యార్థులకు కేటాయించనుంది. వీరినే రిజర్వ్ కోటాగా పేర్కొంది. మరో 15 శాతం అన్ రిజర్వ్ కోటాగా పరిగణించనున్నట్లు తాజా ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.అన్ రిజర్వ్ కోటా విషయంలోనూ ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. తెలంగాణలో కనీసం 10 ఏళ్లు నివసించినా? రాష్ట్రంలో పని చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, లేదా ఉద్యోగుల భాగస్వాములు పోటీ పడేందుకు అవకాశం కల్పించింది. ఈ కోటాలో తెలంగాణ స్థానికులతో పాటు ఇతర రాష్ట్రాల్లో చదివిన వారు కూడా అర్హులని వివరించింది.తాజా నిర్ణయంతో ఇంజినీరింగ్ సహా ఉన్నత విద్యా కోర్సుల సీట్ల కేటాయింపులో ఏపి విద్యార్థులు పోటీ పడే అవకాశం తొలగించినట్లు అవుతుంది. ఫలితంగా సీట్లన్నీ స్థానిక తెలంగాణ విద్యార్థులకే దక్కే అవకాశం ఉంటుంది.స్థానికత విషయంలో చాలా రోజులుగా సందిగ్ధత నెలకొంది. ఇదే విషయంపై తెలంగాణ ప్రభుత్వం నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ నివేదిక ఆధారంగానే?. ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసిందినాన్ కోటా సీట్ల భర్తీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో ఈఏపీసెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 25 నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలు కావాల్సి ఉండగా అది మార్చి 1కు వాయిదా పడింది. తెలంగాణలో దాదాపు 12వేలకు పైగా సీట్లను గత పదేళ్లుగా నాన్‌లోకల్ కోటాలో భర్తీ చేస్తున్నారు. వీటిలో ఎక్కువగా ఆంధ్రా విద్యార్థులతో భర్తీ చేస్తున్నారు. ఈ కోటా రద్దు చేయాలని ప్రభుత్వం భావించింది. ఈ క్రమంలోనే? తాజాగా సవరణ ఉత్తర్వులను జారీ చేసింది.ప్రభుత్వం విడుదల చేసిన తాజా ఉత్తర్వులతో ఈఏపీసెట్ దరఖాస్తుల ప్రక్రియకు లైన్ క్లియర్ అయింది. దరఖాస్తుల స్వీకరణపై అధికారులు మరో ప్రకటన చేసే అవకాశం ఉంది. మార్చి 1వ తేదీ నుంచే మొదలయ్యే ఛాన్స్ ఉంది. ఇక ఈసారి నాన్ లోకల్ కోటా లేకపోవడంతో ఏపీ విద్యార్థులు.. తెలంగాణలోని కాలేజీల్లో ఎంత మేరకు చేరతారనే సందేహాలు కూడా ఉన్నాయి.

# చందనపూర్ లో ఉచిత వైద్య శిభిరం

కమాన్ పూర్, రామగిరి మండలం చదరాపూర్ లో సింగరేణి సంస్థ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా చందనపూర్ గ్రామములోని అంగన్వాడీ కేంద్రము (పోస్ట్ ఆఫీస్) వద్ద ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదేశానుసారం ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్ ముఖ్య అతిదిగా హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు.సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంతుందని, అందులో బాగంగానే ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్ అన్నారు. చందనపూర్ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్ మరియు ప్యారా మెడికల్ సిబ్బంది, చందనపూర్ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎండోమెంట్స్ పరిధిలోకి భాగ్యలక్ష్మీ టెంపుల్

హైదరాబాద్, ఫిబ్రవరి 28, పాతబస్తీలోని ఛార్మినార్‌ను ఆనుకుని ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం అంటే తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ హిందువుకూ ఓ సెంటిమెంట్. మైనార్టీలు అధికంగా ఉన్న ప్రాంతంలో ఏర్పాటైన ఆలయం కావడం వల్లనో, లేక కోరిన కోర్కెలు తీర్చే మహిమగల దేవతగా పేరొందడం వల్లనో, భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం దర్శానికి నిత్యం భక్తులు భారీగా తరలివస్తుంటారు. అంతేకాదు బిజెపి కేంద్ర పెద్దలు అమిత్ షా, నడ్డా వంటి కీలక నేతలు సైతం హైదరాబాద్ వచ్చారంటే తప్పకుండా ఛార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోకుండా వెళ్లరు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం బిజెపి నేతలకు ఆనవాయితీగా వస్తోంది. అంతేకాదు ఇటీవల కాలంలో పొలిటికల్ పార్టీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లకు, ప్రమాణాలకు భాగ్యలక్ష్మీ ఆలయం వేదికగా మారింది. అంతలా హిందువుల సెంటిమెంట్ ఈ ఆలయంతో పెనవేసుకుని ఉంది. హిందూ, ముస్లింల ఐక్యతతోపాటు, మత విద్వేషాలు చెలరేగకుండా చూడాల్సిన సున్నితమైన ప్రదేశం కూడా ఈ భాగ్యలక్ష్మి ఆలయం. ఇంతలా ప్రధాన్యత ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం తాజాగా దేవాదాయశాఖ ఆధీనంలోకి వెళ్లనుంది. ఇకపై హైదరాబాద్ పాతబస్తీలో చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయ నిర్వహణ దేవాదాయశాఖ పరిధిలోకి రానుంది. ఈ మేరకు దేవాదాయ శాఖను ట్రైబ్యూనల్ ఆదేశిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది.భాగ్యలక్ష్మీ ఆలయ చరిత్ర గురించి మాట్లడుకుంటే..1960 సంవత్సరంలో చార్మినార్ వద్దనున్న ఈ అమ్మవారి ఆలయ పరిధిలో బస్సు ప్రమాదం జరగడంతో అమ్మవారి విగ్రహం కూలిపోయింది. స్థానిక భక్తులు విరాళాలు సేకరించి అమ్మవారి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించారు. అంతకుముందు పోచమ్మ పేరుతో ఉన్న అమ్మవారి పేరును అప్పటి నుంచి భాగ్యలక్ష్మి అమ్మవారిగా మార్చారు. అలా నాటి నుంచి ఆలయ నిర్వహణ బాధ్యతలు చూసే మహంత్ రామ్‌చంద్ర దాసు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్ మోహన్ దాసు అనే వ్యక్తిని పూజారిగా నియమించారు. టెంపుల్ ట్రస్టీ మీద గతంలో ఉన్న సుప్రీంకోర్టు తీర్పు కారణంగా హెరిడెటరీ ట్రస్టీ ఆర్డర్స్‌తో ఆలయాన్ని తన ఆధీనంలోకి తీసుకొని ఆదాయాన్ని రాజ్ మోహన్‌దాసు ఒక్కరే అనుభవిస్తూ వచ్చారు. దీనిపై మహంత్ రామ్‌చంద్ర దాసు కుమార్తె భాగ్యలక్ష్మి ఆలయం అజామాయిషీ చేస్తున్న వారిపై కోర్టును ఆశ్రయించారు. కోట్లాది రూపాయాల ఆలయ నిధులను ప్రస్తుత నిర్వహకులు దుర్వినియోగం చేస్తున్నట్టు సాక్షాధారాలను కూడా ట్రైబ్యూనల్ దృష్టికి తీసుకెళ్లడంతో భాగ్యలక్ష్మి ఆలయాన్ని దేవాదాయ శాఖకు అప్పగించాలని తాజాగా తీర్పు ఇచ్చినట్టు దేవాదాయశాఖ అధికార వర్గాల సమాచారం.ప్రస్తుతం ఉన్న భాగ్యలక్ష్మి ఆలయ నిర్వహణ బాధ్యతను మహంత్ మనోహర్ దాసు, మహంత్ రామ్‌చంద్రదాసు నుంచి దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోనుంది. 1960 దశకం నుంచి వీరు ఆలయ నిర్వహణ భాధ్యతలు చూస్తున్నారు. ఇప్పుడు నిర్వహణ బాధ్యతలను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఆలయానికి తక్షణమే ఈఓను నియమించి ఆలయంలో ఎటువంటి అవకతవకలులేకుండా , అభివృద్దిలో ముందుకు తీసుకు వెళ్ళాలని దేవాదాయ శాఖ కమిషనర్‌ను ట్రైబ్యునల్ ఆదేశించింది. ఈ ఆలయ ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న ఫిర్యాదులపై కోర్టు విచారణ అనంతరం ఈ ఆదేశాలు జారీ అయినట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. అంతేకాదు ఇప్పటి వరకూ ఆలయ ఆదాయం, ఖర్చులు ఇతర వివరాలను సేకరించడంతోపాటు భక్తుల విరాళాలు, నిధుల దుర్వినియోగంపై విచారణ జరపడంతోపాటు, ఒకవేళ అవకతవకలు జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని ట్రైబ్యునల్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

# నార్సింగి దగ్గర కొత్త ఎగ్జిట్

హైదరాబాద్, ఫిబ్రవరి 28, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించడానికి ఓఆర్ఆర్‌ను నిర్మించారు. ఇప్పుడు ఔటర్ పైనా ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదు. వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో రద్దీని తగ్గించడానికి హెచ్ఎండీఏ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా ఎగ్జిట్ పాయింట్‌ను నిర్మిస్తోంది.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. అటు ఓఆర్ఆర్ అవతల వెస్టర్న్ హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీంతో వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. ఫలితంగా ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయి. ఈ కష్టాలను తగ్గించడానికి హెచ్ఎండీఏ కీలక నిర్ణయం తీసుకుంది. నానక్‌రామ్‌గూడ ఇంటర్ ఛేంజ్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించే ప్రయత్నం చేస్తోంది.వాహనాల రద్దీని తగ్గించడానికి కొత్త ఎగ్జిట్‌ను నిర్మిస్తున్నారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చేసిన సూచనల ప్రకారం.. నానక్‌రామ్‌గూడ ఇంటర్ ఛేంజ్ దాటిన తర్వాత, నార్సింగి టోల్ ప్లాజా ముందు కొత్త ఎగ్జిట్‌ను నిర్మిస్తున్నారు. దీని నిర్మాణం దాదాపు 90 శాతం పూర్తయింది, మార్చిలో దీనిని ప్రారంభించాలని హెచ్ఎండీఏ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.కొత్త ఎగ్జిట్ లక్ష్యం రద్దీని తగ్గించడం అని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా గచ్చిబౌలి నుండి నార్సింగి వరకు ఉన్న మార్గంలో.. నార్సింగి ఇంటర్ ఛేంజ్ రోటరీ దగ్గర తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. అటు కోకాపేట వద్ద కూడా అదే పరిస్థితి ఉంది. అక్కడ కూడా వాహనాల రద్దీని తగ్గించేలా నిర్మాణాలు చేపడుతున్నారు.జూలై 2023లో నార్సింగి ఇంటర్ ఛేంజ్‌ను ప్రారంభించారు. దీనిద్వారా ప్రయాణం సులభమైంది. వేలాది మంది ప్రయాణికులకు ఉపశమనం కలిగించింది. ఇది నార్సింగి, మంచిరేవుల, గండిపేట వంటి ప్రాంతాలను కలుపే కీలక జోన్‌గా మారింది. మరోవైపు విమానాశ్రయం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ వంటి ప్రాంతాలకు కూడా ఇక్కడి నుంచి తొందరగా చేరుకోవచ్చు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు భారతదేశంలోని పొడవైన రింగ్ రోడ్లలో ఒకటి. ఇది 8 లేన్ల రహదారి. హైదరాబాద్ నగరం చుట్టూ 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఈ రహదారి నిర్మాణానికి సుమారు రూ. 6,696 కోట్లు ఖర్చు అయింది. 2012 డిసెంబర్‌లో దీన్ని ప్రారంభించారు. ఇది నగర శివార్లలోని ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.

# 3 సీట్ల కోసం 10 మంది పోటీ

వరంగల్, ఫిబ్రవరి 28, తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు రేసు ఇంట్రెస్టింగ్‌గా మారింది. అసెంబ్లీలో సంఖ్యాబలం ఆధారంగా నాలుగు ఎమ్మెల్సీ సీట్లు కాంగ్రెస్‌కు దక్కే ఛాన్స్ ఉంది. వీటిలో ఒకటి మిత్రపక్షాలైన సీపీఐ లేదా ఎంఐఎంకు ఇవ్వాలని డిసైడ్ అయిందట కాంగ్రెస్ పార్టీ. ఇక మిగిలిన మూడు సీట్లకు పదుల సంఖ్యలో ఆశావహులు ఉన్నప్పటికీ..ఎవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై హస్తం పార్టీ పెద్దలు ఒక స్పష్టతకు వచ్చినట్లు టాక్ నడుస్తోంది.సామాజిక సమీకరణాల ఆధారంగా మూడు సీట్లను భర్తీ చేయబోతున్నారట. ఇందులో ఒకటి మాత్రం గన్ షాట్‌గా అద్దంకి దయాకర్‌కు దక్కనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అద్దంకి దయాకర్‌కు ఇప్పటికే రెండు, మూడు సార్లు అవకాశాలు మిస్ కావడంతో ఈ సారి ఆయనకు బెర్త్ పక్కా అన్న చర్చ కాంగ్రెస్ పార్టీలో నడుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో సీటు దక్కకున్నా..పార్లమెంట్ ఎన్నికల్లో సీటు రాకున్నా..ఆఖరికి ఒకసారి ఎమ్మెల్సీ ఛాన్స్ మిస్ అయినా..అద్దంకి పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. అందుకే ఈ సారి అద్దంకి దయాకర్‌కు ఎట్టి పరిస్థితిల్లో చాన్స్ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి గట్టి పట్టుబడుతున్నట్లు పార్టీ వర్గాల టాక్.ఇక రెండో ఎమ్మెల్సీ సీటును సీఎం రేవంత్ పొలిటికల్ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డికి దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వేం నరేందర్ రెడ్డి సీఎంకు పొలిటికల్ వ్యవహారాల్లో చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. గతంలో టీడీపీలో ఉన్నప్పుడు కూడా వేంకు ఎమ్మెల్సీ సీటు కోసం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేశారు. ఈ సారి పార్టీ తరపున అవకాశం ఉంది కాబట్టి వేం నరేందర్ రెడ్డికి ఇప్పించుకోవాలని చూస్తున్నారట. అయితే వేంను రాజ్యసభ పంపించాలని గతంలో భావించారు.ఆయన మాత్రం ఢిల్లీ వెళ్లేందుకు ఇంట్రెస్ట్ చూపడం లేదట. దీంతో వేం నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చి స్టేట్ పాలిటిక్స్‌లో ఆయన సేవలను వాడుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. కాంగ్రెస్‌కు దక్కే మూడో సీటు కచ్చితంగా మహిళకే ఇవ్వాలని పార్టీ డిసైడ్ అయిందట. ఖమ్మం జిల్లా వైరాకు చెందిన విజయా భాయి, రంగారెడ్డి జిల్లా మహేశ్వరంకు చెందిన పారిజాత నర్సింహారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ బండ్రు శోభారాణి వంటి నేతలు ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు.కానీ ఎస్టీ సామాజికవర్గానికి చెందిన విజయా భాయి..రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పారిజాత నర్సింహారెడ్డిలో ఒకరికి చాన్స్ ఇవ్వొచ్చంటున్నారు. అయితే రాజ్యసభ సీట్లలో ఇప్పటికే మిగతా సామాజిక వర్గాలకు ఛాన్స్ ఇచ్చారు. దాంతో ఎమ్మెల్సీగా రెడ్డి సామాజికవర్గం నేతకు అవకాశం కల్పించాలని భావిస్తున్నారట. ఏదైనా అనివార్య కారణాలతో వేం నరేందర్‌రెడ్డికి చాన్స్ మిస్ అయితే పారిజాత నర్సింహారెడ్డికి బెర్త్ దక్కనుందంటున్నారు. అదే జరిగితే మరోసీటు బీసీ నేతకు దక్కవచ్చు. ఏదేమైనా మూడు ఎమ్మెల్సీల్లో ఒకటి అద్దంకి దయాకర్ పోగా మిగిలిన రెండింటిలో..వేం నరేందర్‌రెడ్డి, విజయాబాయ్, పారిజాత నర్సింహారెడ్డిలలో ఎవరికి అదృష్టం దక్కనుందనేది చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ మళ్లీ పొలిటికల్ హీట్ మొదలైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించింది ఎన్నికల సంఘం. దీంతో తెలంగాణలో ఐదు సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. అన్నింటినీ అధికార పార్టీ దక్కించుకుంటుందా? కారుకి ఏమైనా ఛాన్స్ ఇస్తుందా? ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఎత్తులకు కేసీఆర్ చిత్తవుతారా? పొలిటికల్ సర్కిల్స్‌లో దీనిపై చర్చ జోరుగా సాగుతోంది.ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రధాన రాజకీయ పార్టీలు ఫోకస్ చేశాయి. దీనికి కావల్సిన సంఖ్యా బలం బీజేపీ వద్ద లేదు. దీంతో అధికార కాంగ్రెస్ -బీఆర్ఎస్ మధ్య పోటీ షురూ అయ్యింది. ఎమ్మెల్యే కోటా నుంచి ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో అధికార పార్టీ నుంచి చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. తమకు తెలిసిన వారి ద్వారా లాబీయింగ్ చేసే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.తెలంగాణలో ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. వారిలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, మల్లేశం, మిర్జా రియాజుల్ హసన్ ఉన్నారు. వీరిలో బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన మల్లేశం గతేడాది అధికార పార్టీలో చేరిపోయారు. ఇక రియాజుల్ హసన్ మజ్లిస్ నేత. మిగిలిన వారంతా బీఆర్ఎస్‌కి చెందిన నేతలే ఉన్నారు.ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని ఒక్కసారి పరిశీలిస్తే.. అధిక సీట్లు అధికార కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకోనుంది. ఒక్క స్థానం ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. తమ స్థానాన్ని తమకే ఇవ్వాలని మజ్లిస్ పట్టుబడితే ఆ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. ఇక ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి అధికార పార్టీ నుంచి పలువురు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.రెడ్డి సామాజికవర్గం నుంచి జీవన్‌రెడ్డి, జగ్గారెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. కమ్మ సామాజికవర్గం నుంచి కుసుమ కుమార్, ముదిరాజ్ సామాజికవర్గం నుంచి సునీతారావు పేరు ఉన్నాయి. బీసీ సామాజికవర్గం నుంచి మధుయాష్కీ, చరణ్ కౌశిక్ యాదవ్, అంజన్‌కుమార్ యాదవ్, వ్రజేష్ యాదవ్ పేర్లు బయటకు వచ్చాయి.మైనారిటీ నుండి ఫహీం ఖురేషి, అజారుద్దీన్, షబ్బీర్ అలీ, ఫిరోజ్‌ఖాన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్సీ సామాజికవర్గం నుంచి సంపత్ కుమార్, అద్దంకి దయాకర్, ఎస్టీ సామాజికవర్గం నుంచి బెల్లయ్య నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఉన్నారు. అంతా అనుకూలిస్తే కేవలం మూడు లేదా నాలుగు వర్గాల ఒకొక్కరి పేరు మాత్రవే ఫైనల్ కానుంది.ఇక బీఆర్ఎస్ విషయానికొద్దాం. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిపోయారు. వారితో కలుపుకుని బీఆర్ఎస్ సంఖ్య 38 మందికి చేరుకోనుంది. పార్టీని వీడిన వారంతా అధికార పార్టీకి మద్దతు ఇవ్వడం ఖాయం. ఎందుకంటే మారిన పది మంది ఎమ్మెల్యేలపై ఇప్పటికే కారు పార్టీ సుప్రీంకోర్టు తలుపు తట్టింది. క్రమంలో ఒక్క ఎమ్మెల్సీ స్థానానికే పరిమితం కానుంది .అలాకాకుండా రెండో స్థానానికి మరొక అభ్యర్థిని ఈ విషయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండబోతోంది? ఒకవేళ ఒక్క సీటు ఎవరికి ఇవ్వనున్నారు? బీసీలకు ప్రయార్టీ ఇస్తారా? సత్యవతి రాథోడ్‌కు మళ్లీ ఛాన్స్ ఇస్తారా? కేసీఆర్ మదిలో ఏముందో ఎవరికి ఎరుక.

# బావిలో పడిన జింకను కాపాడిన గ్రామస్థులు

నిర్మల్, నిర్మల్ జిల్లా కడెం మండలం చిట్యాల్ గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో జింక పడి బయట పడేందుకు తిప్పలు పడింది.. ఆ బావి నుంచి బయట పడేందుకు ప్రాణాలతో కొట్టుమిట్టులాడుతుండగా అటు మీదుగా వ్యవసాయ పనులకు వెళ్తున్న గ్రామస్తుల కంట పడింది.. గ్రామానికి చెందిన జైపాల్, అనంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి లు గమనించి అటవీ అధికారులకు సమాచారం అందించి జింకను బావిలో నుండి బయటకు తీశారు.. అనంతరం అటవీ అధికారులకు అప్పగించారు.అదుపులోకి తీసుకున్న వన్యప్రాణిని సమీప అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లు కడెం ఎఫ్ఆర్ఓ గీతరాణి తెలిపారు.

## సముద్రం ఎందుకు రంగు మారుతోంది...

విశాఖపట్టణం, ఫిబ్రవరి 28, సాధారణంగా సముద్రం నీలి రంగులో ఉ ంటుంది. తీరంలో ఇసుక కారణంగా కొన్నిసార్లు నలుపు రంగులో కనిపిస్తుంది. కానీ.. ఈ మధ్య ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో సముద్ర తీరం కనిపించింది. దీనికి అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.ఇటీవల ఏపీ తీరంలో సముద్రం రంగులు మారుస్తోంది. దీన్ని చూసిన ప్రజలు ఆనందం, ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కొందరు మాత్రం అసలు సముద్రం రంగు ఎందుకు మారుతోందని చర్చించుకుంటున్నారు. గతేడాది మధ్యలో.. విశాఖ జిల్లా భీమిలి సమీపంలో సముద్రం ఎరుపు రంగులో కనిపించింది. ఆ తర్వాత ఇటీవల పెదజాలరిపేటలో పసుపు రంగులో కనిపించింది. తాజాగా విశాఖ ఆర్కే బీచ్ సమీపంలో ఆకుపచ్చగా కనిపించింది.తరుచూ సముద్రం రంగులు మార్చడం దేనికి సంకేతం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. నీలి రంగులో కనిపించే సముద్రం ఇలా రంగులు మారుతోంది ఎందుకు? సముద్రానికి రంగు మార్చే గుణం ఉందా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇలా సముద్రం రంగులు మారడానికి అనేక కారణాలు ఉన్నాయని సముద్ర శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనికి సంబంధించిన ముఖ్యమైన 6 అంశాలు ఇలా ఉన్నాయిబంగాళాఖాతంలో తరచుగా తుఫానులు, వాయుగుండాలు ఏర్పడుతుంటాయి. వీటి ప్రభావం వల్ల సముద్రపు నీటిలో బురద, మట్టి కలవడం వల్ల రంగు మారవచ్చు. తుఫానుల సమయంలో అలల ఉధృతి పెరిగి తీర ప్రాంతంలోని మట్టి, ఇసుక నీటిలో కలిసిపోతాయిగోదావరి, కృష్ణా వంటి పెద్ద నదులు బంగాళాఖాతంలో కలుస్తాయి. ఈ నదుల ద్వారా వచ్చే ఒండ్రు మట్టి సముద్రపు నీటి రంగును మారుస్తుంది. వర్షాకాలంలో నదులలో నీటి ప్రవాహం పెరిగినప్పుడు ఈ ప్రభావం ఎక్కువగా ఉ ంటుందిపారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీరు సముద్రంలో కలవడం వల్ల నీటి రంగు మారవచ్చు. ఈ కలుష్యం వల్ల నీటిలో ఆల్గే వంటి సూక్ష్మజీవులు పెరిగి రంగు మార్పునకు కారణమవుతాయి. మానవ కార్యకలాపాల వల్ల సముద్రంలోకి రసాయనాలు, కాలుష్య కారకాలు చేరడం వలన కూడా సముద్రం రంగు మారుతుందిఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో ఇసుక, ఇల్మెనైట్, మోనాజైట్ వంటి ఖనిజ నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. వీటి ప్రభావం వల్ల కూడా నీటి రంగులో మార్పులు సంభవించవచ్చుసముద్రంలో ఫైటోప్లాంక్టన్ అనే చిన్న మొక్కలు ఉంటాయి. ఇవి సూర్యరశ్మి ద్వారా కిరణజన్య సంయోగక్రియను నిర్వహిస్తాయి. కొన్నిసార్లు, పోషకాలు సమృద్ధిగా ఉ న్నప్పుడు.. ఈ ఫైటోప్లాంక్టన్ వేగంగా వృద్ధి చెందుతాయి. దీనిని "ప్లాంక్టన్ వికసించడం" అంటారు. ఈ వికసించడం వల్ల నీరు ఆకుపచ్చగా లేదా ఇతర రంగులలోకి మారుతుంది. సూర్యకాంతి సముద్రంలోకి ప్రవేశించినప్పుడు.. అది నీటి అణువుల ద్వారా వ్యాప్తి చెందుతుంది. నీలం రంగు కాంతి ఇతర రంగుల కంటే ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. అందుకే సాధారణంగా సముద్రం నీలంగా కనిపిస్తుంది. అయితే.. నీటిలో ఎక్కువ అవక్షేపం లేదా ప్లాంక్టన్ ఉన్నప్పుడు, ఇతర రంగులు కూడా వ్యాప్తి చెందుతాయి. దీని వలన నీరు ఆకుపచ్చగా కనిపిస్తుంది.

## పోసాని తర్వాత లిస్టులో ఉన్నది శ్రీ రెడ్డి?

విజయవాడ, ఫిబ్రవరి 28, సినీ నటుడు, దర్శక రచయిత పోసాని కృష్ణ మురళి అరెస్టుతో ఏపీ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు విమర్శలు మరోసారి తెరపైకి వచ్చాయి. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు లోకేష్, జనసేనాని పవన్ కళ్యాణ్ మీద పోసాని బూతులతో విరుచుకుపడిన సందర్భాలు ఉన్నాయి. ఆయన మీద కూటమి పార్టీల అభిమానులు పలు కేసులు పెట్టారు. వాటి ఆధారంగా అరెస్టు జరిగింది. అయితే, ఇప్పుడు పోసాని అరెస్టు తర్వాత టార్గెట్ ఎవరు అనే చర్చ జరుగుతోంది.బూతులకు మూల్యం చెల్లించక తప్పదా?పోసాని అరెస్టు తర్వాత ఇటు సినిమా, అటు రాజకీయ వర్గాలలో నటి శ్రీ రెడ్డి పేరు బలంగా వినపడుతోంది. ఆవిడ చేసిన సినిమాలు తక్కువ. అంతకు ముందు యాంకరింగ్ చేశారు. టీవీ షోలో న్యూస్ రీడర్ కింద పని చేశారు. అప్పట్లో ఆవిడ పాపులర్ కాదు... తెలుగు ఫిలిం ఛాంబర్ ముందు ఎప్పుడు అయితే నగ్న ప్రదర్శన చేశారో ఆ తరువాత ఆవిడ పాపులర్ అయ్యారు. అప్పుడు కూడా అవకాశాలు రాలేదు. కానీ, ఎప్పుడు అయితే వైసిపి టర్న్ తీసుకున్నారో అప్పటి నుంచి శ్రీ రెడ్డి వార్తల్లో వ్యక్తి అయ్యారు.తనను తాను వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానిగా శ్రీరెడ్డి పేర్కొంది. వైసిపి పార్టీకి మద్దతుగా, ఆ పార్టీ నాయకులకు కొమ్ము కాస్తూ... ఆ పార్టీ ప్రత్యర్థుల మీద బూతులతో శ్రీ రెడ్డి విరుచుకుపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబును తిట్టిన సందర్భాలు ఉన్నాయి. లోకేష్ నారాను అయితే పప్పు అని సంబోధించిన వీడియోలు కోకోల్లలు. పవన్ కళ్యాణ్ మీద అయితే చెప్పాల్సిన అవసరం లేదు. నీచమైన కామెంట్లు చేసింది. శ్రీ రెడ్డి మీద తెలుగుదేశం జనసేన పార్టీ క్యాడర్ నుంచి నాయకులు వరకు అందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోసాని తర్వాత లిస్టులో ఉన్నది ఆవిడ పేరేనని, ఆమె అరెస్టు కావడం కన్ఫర్మ్ అని రాజకీయ వర్గాలలో వినబడుతోందిపోసాని న్యాయవాది సైతం అరెస్ట్ తీరు సరికాదని చెబుతున్నారు తప్ప... అరెస్ట్ అక్రమం అని చెప్పడం లేదు. వైసీపీ సానుభూతిపరుల చెవిలో ఆ ముక్క పడిందో? లేదో? పోసాని గానీ, శ్రీ రెడ్డి గానీ మాట్లాడిన మాటలను వాళ్ళ తరపు వాదించే న్యాయవాదులు సైతం వెనకేసుకు రాలేని పరిస్థితి నెలకొంది. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత... గతంలో గీత దాటి, హద్దు మీరి ప్రవర్తించిన ప్రతి ఒక్కరి మీద కేసులు నమోదు అవుతున్నాయి. మరి ముఖ్యంగా రాయలేని భాషలో బూతులతో విరుచుకుపడిన ప్రతి ఒక్కరినీ అరెస్టు చేస్తారని సంకేతాలు బలంగా వెళ్లాలి. దాంతో శ్రీ రెడ్డి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం మొదలుపెట్టారు. పవన్ కళ్యాణ్, లోకేష్ – ఇద్దరికీ క్షమాపణలు చెబుతూ వీడియోలు విడుదల చేశారు. అయినా గతంలో మాట్లాడిన బూతులకు, వ్యక్తిగత దూషణలకు మూల్యం చెల్లించక తప్పదనే సమాచారం అందుతోంది.పోసాని అరెస్టు తర్వాత కూటమి ప్రభుత్వం మీద వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తులు, సానుభూతిపరులు సోషల్ మీడియాలో తమ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దారుణంగా వ్యవహరిస్తుందని పేర్కొంటున్నారు. వాళ్లకు ధీటుగా కూటమి ప్రభుత్వ సానుభూతిపరులు పోసాని గతంలో మాట్లాడిన బూతు పురాణాన్ని బయటకు తీశారు. శ్రీ రెడ్డి అరెస్టు తర్వాత కూడా ఆవిడ పట్ల సానుభూతి కంటే వ్యతిరేకత వ్యక్తం అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.



## రైతులకు యూనిక్ ఐడీతోనే సేవలు

రాజమండ్రి, ఫిబ్రవరి 28, ప్రభుత్వ డిజిటల్ మిషన్‌లో భాగంగా రైతులకు ఇప్పుడు కేంద్రప్రభుత్వం యూనిక్ ఐడీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించింది.. భూమి ఉన్న ప్రతీ ఒక్క రైతుకు పదకొండకెల నెంబరు, రిజిస్ట్రర్ ఐడీద్వారా పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేయబోతుంది.. అంతేకాకుండా ఇకపై ఈ ఐడీ ఆధారంగానే రైతుకు సంబందించిన అన్ని కార్యకలాపాలు నిర్వహించబోతున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా గత 20 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈప్రక్రియ వేగవంతంగా పూర్తిచేస్తోంది.. ఇప్పటికే 50 శాతం రిజిస్ట్రేషన్లు పూర్తికాగా మరింత వేగవంతం చేస్తోంది.. ఇకపై ఈ యూనిక్ ఐడీ జనరేట్ అయితేనే పథకాలు వర్తిస్తాయి..వెబ్‌ల్యాండ్ డేటాను అగ్రి స్టాగ్ అనే వెబ్ సైట్‌కు ఫార్మర్ రిజిస్ట్రీ అనుసంధానించారు.. ఆధార్ నెంబర్ ఎంటర్ చేసిన వెంటనే ఆధార్‌తో లింక్ అప్ అయిన భూమి తాలూకా డీటైల్స్ వస్తాయి.. ఈభూమికి సంబంధించి ఏయే సర్వే నెంబర్లు ఉన్నాయో సంబందిత రైతుకు ఓటీపీ జనరేట్ అవుతుంది.. ఆ ఓటీపీ ఎంటర్ చేసిన వెంటనే పదకొండంకెట సంఖ్య క్రియేట్ అవుతుంది. ఆ నెంబరే యూనిక్ ఐడీ.. ఈ ఐడీ ద్వారానే ఇకపై రైతు సంబందింత పథకాలన్నీ వర్తింపచేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలుచేస్తోంది.. అయితే ఇందులో ఇప్పటికే తమ భూములు వెబ్‌ల్యాండ్ డేటాలో తమ పేరున ఉంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవుకానీ కొత్త గా కొనుగోలుచేసుకునే వారికి మాత్రమే ఇబ్బందులు ఉండవచ్చు.. ప్రస్తుతం మనం ఏప్రభుత్వ పథకాన్ని పొందుకోవాలన్నా, లేదా ఎటువంటి లావాదేవీలు చేయాలన్నా ఆధార్ సంఖ్య అత్యంత అవసరం.. అలాగే ఇప్పుడు రైతులు తమకు ప్రభుత్వం ద్వారా అందించే ఏ పథకం అయినా వర్తించాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో యూనిక్ ఐడీ కలిగి ఉండాలి.. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ద్వారా పీఎం కిసాన్ పథకం అమలు అవుతుండగా వ్యవసాయ భూమి ఉన్న రైతులకు ఏటా రూ.6 వేల పెట్టుబడి సాయం అందిస్తోంది.. ఒక కుటుంబానికి రూ.6 వేలు చొప్పున అందిస్తున్న ఈ పెట్టుబడి సాయం మాత్రమే కాకుండా కేంద్రం అమలు చేసే ప్రతీ రైతు సంబందిత పథకాలకు ఈయూనిక్ ఐడీ ద్వారానే మంజూరు అయ్యే పరిస్థితి ఉంటుంది.అదే విధంగా భవిష్యత్తులో అన్నదాత సుఖీభవ, పంట నష్టం, క్రాప్ ఇన్సూరెన్స్ మాత్రమే కాకుండా ధాన్యం కొనుగోళు తదితర కార్యకలాపాలకు ఈ యూనిక్ ఐడీ ప్రాతిపదికన అమలు కానున్నాయి.. గ్రామస్థాయిలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రైతులు ఈ రిజిస్ట్రీ ప్రక్రియ పూర్తిచేసుకోవచ్చు.

## ఇంటర్ పరీక్షలకు అంతా సిద్ధం

విజయవాడ, ఫిబ్రవరి 28, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ రెగ్యులర్ పరీక్షలకు అంతా సిద్ధం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. ఇందులో మార్చి 1 నుంచి 19 వరకు ఫస్ట్ ఇయర్, మార్చి 3 నుంచి 20 వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 26 జిల్లాల్లో దాదాపు 10,58,892 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పరీక్షలు మార్చి 3 నుంచి 15 వరకు జరగనున్నాయి. అయితే ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను



కూడా ఇప్పటికే ఇంటర్ బోర్డు జారీ చేసింది. హాల్‌టికెట్లను విద్యార్థులే నేరుగా ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని ఈ పర్యాయం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.మరోవైపు పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని జిల్లాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రెగ్యులర్ ఇంటర్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1535 కేంద్రాలను ఏర్పాట్లు చేయగా.. అందులో 68 సెంటర్లను సున్నిత, 36 కేంద్రాలను అతి సున్నితమైనవిగా అధికారులు గుర్తించారు. వీటన్నింటిలో సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను సీసీ కెమెరాలతో అనుసంధానించి అమరావతిలోని చీఫ్ సూపరింటెండెంట్ లైవ్ స్ట్రీమింగ్‌లో పర్యవేక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ విధించనున్నారు. అలాగే చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు, ఇంటర్ నెట్ కేంద్రాలు పూర్తిగా మూసేలా అధికారులు చర్యలు చేపట్టారు. పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబరు 18004251531 ఏర్పాటు చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లను కూడా నెలకొల్పనున్నారు..పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టిపరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించేది లేదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా మొబైల్ ఫోన్లను పరీక్ష కేంద్రానికి బయటే వదిలేసి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొంది. పరీక్షాకేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకోవడానికి వీలుగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. విద్యుత్తు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రశ్నపత్రాలను పోలీసు అధికారుల సమక్షంలో భద్రపరిచి.. ఎలాంటి లీకేజీలకు తావులేకుండా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టడంతో పాటు ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు సదుపాయాలను అధికారులు పూర్తి చేశారు.

## సారీలు.. గుడ్ బైలు... అయినా... ఆగని అరెస్ట్ లు

విజయవాడ, ఫిబ్రవరి 28, ఏపీలో పొలిటికల్ అరెస్ట్‌ల పర్వం కాస్త సినీ గ్లామరస్ వైపు టర్న్ తీసుకుంది. సినీ గ్లామర్‌తో వైసీపీ సానుభూతిపరులుగా..రెచ్చిపోయి అడ్డగోలుగా మాట్లాడినోళ్ల మీద ఫోకస్ పెట్టారు ఏపీ పోలీసులు.ఈ క్రమంలోనే కొన్నాళ్లుగా దెబ్బ మీద దెబ్బ అబ్బా అన్నట్లుగా మారిపోయింది సీన్. రెచ్చిపోయినోళ్లంతా సైలెంట్ అయిపోతూ వచ్చారు. సర్దుకునేవాళ్లు సర్దుకున్నారు. గతంలో చేసిన ఓవరాక్షన్‌పై కూటమి రియాక్షన్..వరుస అరెస్టులతో..అంతా గప్ చుప్ అయిపోయారు.సినీ గ్లామర్‌తో వైసీపీ సింపథైజర్స్‌గా పోసాని కృష్ణమురళి, ఆర్జీవీ, శ్రీరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడారని టీడీపీ క్యాడర్ చాలా సీరియస్‌గా ఉంది. వీళ్లంతా చంద్రబాబు ఫ్యామిలీని హద్దులు దాటి ట్రోలింగ్ చేశారని..అడ్డగోలుగా బూతులు తిడుతూ సోషల్ మీడియాలో వీడియోలు పెట్టారని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహంతో ఉన్నారు.ఈ క్రమంలోనే నాలుగైదు నెలలుగా పోసాని, శ్రీరెడ్డి, ఆర్జీవీ అరెస్ట్ అంటూ ప్రచారం జరిగింది. ఇంతలోనే శ్రీరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్తూ తనను వదిలేయాలని వేడుకుంది. ఇక పోసాని అయితే పాలిటిక్స్‌కు గుడ్‌బై చెప్తున్నట్లు ప్రకటించారు. డైరెక్టర్ ఆర్జీవీ అయితే ఇక రాజకీయాల జోలికి వెళ్లనని చెప్పుకొచ్చారు.వీళ్లంతా సారీలు..గుడ్‌బైలు చెప్పడం..అదే టైమ్‌లో అరెస్టులపై కూటమి సర్కార్ కాస్త హడావుడి తగ్గడంతో ఇక తమను వదిలేసినట్లే అని వాళ్లు రిలాక్స్ అయ్యారు. కట్ చేస్తే ఆల్ ఆఫ్ సడెన్‌గా ఏపీ పోలీసులు హైదరాబాద్‌లోని పోసాని ఇంట్లో ప్రత్యక్షమయ్యారు. అబ్బా సాయిరామ్ ఎంత పనైపోయిందనుకున్న పోసాని ఆరోగ్యం బాలేదని కాస్త హడావుడి చేశారు. ఫైనల్‌గా అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో పోసానిని అరెస్టు చేశారు ఏపీ పోలీసులు.చంద్రబాబు ఫ్యామిలీలోని ఆడవాళ్ల మీద తిట్ల పురాణంతో పాటు..క్యారెక్టర్‌ను తక్కువ చేసి మాట్లాడారని పలు..ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో పోసాని, శ్రీరెడ్డిపై కేసులు నమోదయ్యాయి. కొన్ని కేసుల్లో శ్రీరెడ్డికి ముందస్తు బెయిల్ వచ్చింది. పోసాని అయితే లేటెస్ట్‌గా నమోదైన కేసులో అరెస్ట్ కావాల్సి వచ్చింది. అయితే పవన్‌నుద్దేశించి పోసాని దారుణమైన పదజాలంతో పరుషంగా మాట్లాడారని వాదిస్తోంది జనసేన. వ్యక్తిగతంగా పవన్‌ను తిట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు జనసైనికులు. పవన్ ప్రెజర్ వల్లే పోసాని చుట్టూ ఉచ్చు బిగిసిందని..ఇక నెక్ట్స్ శ్రీరెడ్డి కార్నర్ అయిపోవడం పక్కా అన్న ప్రచారం జరుగుతోంది.ఇక డైరెక్టర్ ఆర్జీవీ ఇప్పటికే పోలీస్ విచారణకు హాజరయ్యారు. కేసులు కూడా ఫేస్ చేస్తున్నారు. ఆయన కూడా పవన్‌పై వెటకారంగా మాట్లాడటం, ట్వీట్లు చేయడం వంటివి మర్చిపోలేమంటున్నారు జనసైనికులు. ఆర్జీవీని కూడా అరెస్ట్ చేయాల్సిందేనన్న డిమాండ్లు వ్యక్తం చేస్తున్నారు. అయితే పోసాని అరెస్ట్ నేపథ్యంలో ఇక టీడీపీ క్యాడర్ డిమాండ్లలో భాగంగా మిలిగిలిపోయింది శ్రీరెడ్డి, ఆర్జీవీ ఇద్దరే. పొలిటికల్ లీడర్లలో వంశీ అరెస్ట్ అయిపోయింది. ఇక కొడాలినాని వంతు మాత్రమే మిగిలి ఉ ందంటున్నారు.రెడ్‌బుక్ అమలులో భాగంగానే పోసానిని అరెస్ట్ చేశారని..ఈ కక్ష పూరిత అరెస్ట్‌లను ఏపీ ప్రజలు గమనిస్తున్నారని వైసీపీ అంటుంటే..చట్టప్రకారమే అరెస్టులు జరుగుతున్నాయని టీడీపీ అంటోంది. అధర్మంగా, దుర్మార్గంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరినీ ధర్మం శిక్షిస్తుందని అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌తో పాటు వారి కుటుంబంలోని ఆడబిడ్డలను కూడా పోసాని ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని మండిపడుతున్నారు. నోరుంది కదా అని నీచంగా వాగేవాళ్లకు ఏ గతి పడుతుందనేందుకు పోసాని కృష్ణమురళి అరెస్టే నిదర్శనమన్నారు మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. ఇదంతా సరే కానీ?ఒక డైరెక్టర్‌ను మాత్రం ఇంకా బొక్కలో వేయకుండా వదిలిపెట్టడంపై ప్రజలందరూ అసంతృప్తితో ఉన్నారంటున్నారు సోమిరెడ్డి. ఆయన ఇండైరెక్టుగా ఆర్జీవీని టార్గెట్ చేయడం ఆసక్తికరంగా మారింది.అప్పట్లో అడ్డగోలుగా మాట్లాడిన ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదంటున్నారు టీడీపీ నేతలు. పోనీలే అని ప్రభుత్వ పెద్దలు వదిలేద్దామనుకున్నా..క్యాడర్, లీడర్ల మాత్రం అస్సలు ఊరుకోవట్లేదట.

## పవన్ జర్మన్ కామెంట్స్ పై చర్చ షురూ..

విజయవాడ, ఫిబ్రవరి 28, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడి హోదా పొందే అర్హత లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారుఆ పార్టీ వచ్చిన ఓట్ల శాతం ఆధారంగా జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా రాదని.. అలాంటి హోదా కావాలంటే జర్మనీ వెళ్లాలని పవన్ అన్నారు.అయితే, పవన్ కళ్యాణ్ ఎందుకు అలా అన్నారు? జర్మనీ లో ప్రతిపక్ష నాయకుడి హోదా ఎవరికి ఇస్తారు? ఎలా ఇస్తారు?ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యేలు తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనంటూ శాసనసభలో నినాదాలు చేశారు.అసెంబ్లీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారపక్షంగా ఉన్నందున మిగిలిన ఏకైక పక్షం వైఎస్సార్‌సీపీకీ ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే అని వైఎస్ఆర్‌సీపీ నాయకులు వాదించారు.అనంతరం వారు సభను బహిష్కరిస్తూ బయటకు వెళ్లిపోయారుదీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. వచ్చే ఐదేళ్ల వరకు జగన్‌కు ప్రతిపక్ష హోదా లభించదని తేల్చి చెప్పారు.'ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కానీ నేను కానీ నిర్ణయించింది కాదు. ఇది ప్రజల తీర్పు. రాజ్యాంగం నిర్దేశించిన రూల్. ఇది తెలిసి కూడా వైఎస్ఆర్సీపీ నాయకులు విలువైన అసెంబ్లీ సమయాన్ని వృథా చేస్తున్నారు' అని పవన్ కల్యాన్ అన్నారు.నిబంధనల ప్రకారం పార్లమెంట్/ శాసన సభలో ప్రధాన ప్రతిపక్ష నేత హోదా దక్కాలంటే సభలో ఆ పార్టీకి కనీసం 10 శాతం సభ్యులుండాలి.2024 ఎన్నికల్లో ఏపీ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీకి 135, జనసేనకి 21, బీజేపీకి 8 స్థానాలొచ్చాయి. ఈ మూడు పార్టీల కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.వైఎస్ఆర్‌సీపీకి 11 స్థానాలు వచ్చాయి. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కాలంటే వైఎస్ఆర్సీపీకి కనీసం 18 మంది ఎమ్మెల్యేల బలం ఉండాలి కాని 11 స్థానాలను మాత్రమే ఆ పార్టీ గెలుచుకుంది.జర్మనీ రాజకీయ వ్యవస్థలో ఏ పార్టీ అయినా ఒంటరిగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తగినంత ఓట్లను పొందడం కష్టం.అక్కడ బుందెస్టాగ్ (పార్లమెంట్)లో ప్రవేశించడానికి కనీసం 5 శాతం ఓట్లు దక్కాలి.తాజాగా జర్మనీలో ఎన్నికలు జరిగాయి. కొన్ని రోజుల కిందటి వరకు ప్రతిపక్ష కూటమిగా ఉన్న క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్ (సీడీయూ), క్రిస్టియన్ సోషల్ యూనియన్ (సీఎస్‌యూ) 28.6% ఓట్లతో ఘన విజయం సాధించింది.అయితే సీడీయూ/సీఎస్‌యూకి 630 సీట్లు ఉ న్న బుందెస్టాగ్‌లో కేవలం 208 సీట్లే దక్కాయి.ప్రభుత్వం ఏర్పాటు కోసం అవసరమైన 316 సీట్ల లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది.ప్రతిపక్ష పార్టీ విషయానికి వస్తే ప్రభుత్వ కూటమిలో లేని పార్టీలు అన్ని ప్రతిపక్ష పార్టీలే. సాధారణంగా మన దేశంలోనూ అంతే.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీల బాధ్యతలు ఎలా ఉంటాయో జర్మనీలో ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు అలాగే ఉంటుంది.అయితే, జర్మనీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అంటూ లిఖితరూపంలో గుర్తింపు, ప్రత్యేక స్థానం ఉండదు. ప్రతిపక్షాల్లో అత్యధిక ఓట్లు గెలుచుకున్న పార్టీకి సభలో, ప్రజల్లో ఇలాంటి గుర్తింపు దక్కుతుంది.జర్మనీలో కేవలం ప్రభుత్వమే కాదు, ప్రతిపక్ష పార్టీలు కూడా బిల్లులు ప్రవేశపెట్టవచ్చు.బుందెస్టాగ్‌లో చర్చలలో పాల్గొనేటప్పుడు పార్టీలకు కేటాయించే సమయం అవి సాధించిన ఓట్ల శాతం ఆధారంగా నిర్ణయిస్తారు.అతి పెద్ద ప్రతిపక్ష పార్టీకి ఎక్కువ సమయం దొరుకుతుంది.లిఖిత నిబంధనలు లేనప్పటికీ బుందెస్టాగ్ బడ్జెట్ కమిటీకి నేతృత్వం వహించే అవకాశం అతిపెద్ద ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతకే ఇచ్చే సంప్రదాయం అక్కడ ఉంది.మన దేశంలో ప్రధాన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు, వసతులు ఉంటాయి.ప్రధాన ప్రతిపక్ష నేతకు కేబినెట్ మంత్రి హోదా ఉంటుంది. సభలో సీట్ల కేటాయింపులో విపక్షానికి ప్రాధాన్యం దక్కుతుంది.పీఎస్, పీఏ సహా సిబ్బంది, అలవెన్సులతో పాటు ప్రోటోకాల్ కూడా వర్తిస్తుంది.సభలో చర్చల సందర్భంగా స్పీకర్ అనేక సందర్భాల్లో ప్రధాన ప్రతిపక్ష నేతను సంప్రదించడం ఆనవాయితీ.సభలో ప్రశ్నలు వేసే విషయంలో కూడా ప్రాధాన్యం ఉంటుంది.అయితే పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు కారణం జర్మనీ ఓటింగ్ విధానం. ఇది భారతదేశంలో ఓటింగ్ ప్రక్రియ కంటే చాలా భిన్నమైంది.జర్మనీలో ప్రతి ఓటర్ ఒకే బాలట్ పేపర్‌లో రెండు ఓట్లు వేస్తారు.పార్లమెంటులో సగం సీట్లు స్థానిక ప్రతినిధుల కోసం కేటాయిస్తారు. మిగతా సగం పార్టీలకు కేటాయిస్తారు.బ్యాలట్ పేపర్‌లో సగ భాగంలో అభ్యర్థుల పేర్లుంటాయి, రెండో సగభాగంలో పార్టీల పేర్లుంటాయి.ఒక ఓటు అభ్యర్థికి, రెండో ఓటు పార్టీకి వేయాల్సి ఉంటుంది.ఏదైనా ఒక పార్టీ, అదే పార్టీకి చెందిన అభ్యర్థికి ఓటర్లు ఓటు వేయొచ్చు.. పార్టీకి వేసిన ఓటు ఒకరికి.. అభ్యర్థికి వేసిన ఓటు ఇంకొకరికి కూడా వేయొచ్చు.ఇవన్నీ పక్కన పెడితే అక్కడ ప్రతిపక్ష పార్టీలన్నిటిలోనూ ఎక్కువ శాతం ఓట్లు తెచ్చుకున్న పార్టీకి ప్రజల్లో, సభలో అనధికారికంగా ప్రధాన ప్రతిపక్ష హోదా ఉంటుంది.అందుకే పవన్ కల్యాణ్ వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు జగన్ జర్మనీకి వెళ్లాలంటూ వ్యాఖ్యలు చేశారు.

## నేడు ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం

పకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల నుండి ప్రజలను వారి ఆస్తులను రక్షించడంలో పౌర రక్షణ చర్యల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి మార్చి 1న ప్రపంచ పౌర రక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు అనేక పౌర రక్షణ సంస్థల పనిని గౌరవిస్తుంది. సంఘాలను రక్షించడంలో, ప్రాణాలను రక్షించడంలో సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను కూడా ఈ రోజు గుర్తిస్తుంది.ప్రపంచ పౌర రక్షణ దినోత్సవాన్ని మొదటిసారిగా 1990లో అంతర్జాతీయ పౌర రక్షణ సంస్థ (ఐసిడిఓ) జరుపుకుంది. సంఘాలను రక్షించడంలో ప్రాణాలను


రక్షించడంలో సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను కూడా ఈ రోజు గుర్తిస్తుంది.1931లో ఫ్రెంచ్ సర్జన్–జనరల్ జార్జ్ సెయింట్–పాల్ అసోసియేషన్ ఆఫ్ జెనీవా జోన్స్‌ను స్థాపించారు. అతను మొదటి ప్రపంచ యుద్ధం యొక్క భయాందోళనలచే తీవ్రంగా ప్రభావితమయ్యాడు మరియు యుద్ధ సమయాల్లో ప్రజలు రక్షణ పొందగలిగే భద్రతా మండలాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాడు.ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం అత్యవసర పరిస్థితుల నుండి ప్రజలను,సమాజాలను రక్షించడంలో చేపట్టిన పౌర రక్షణ చర్యల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. ఇది ప్రభుత్వాలు, పౌర సమాజ సంస్థలు,వ్యక్తులు వారి సంసిద్ధత ప్రణాళికలను సమీక్షించడానికి, అంచనా వేయడానికి అభివృద్ధి కోసం ప్రాంతాలను గుర్తించడానికి అవకాశాన్ని అందిస్తుంది.

# బియ్యం కడిగిన నీళ్ళతో చర్మ సౌందర్యమే కాదు ఆరోగ్యం కూడా.. పారబోయొద్దు!



ప్రతిరోజు మనం తప్పనిసరిగా వంట చేసుకుంటాం. దక్షిణాదిన ముఖ్యంగా అన్నం వండుకు తింటాం. ఈ అన్నం వండడానికి ముందుగా బియ్యాన్ని శుభ్రంగా కడిగి ఆ తర్వాత దానిని ఉడికించి తింటాం. అయితే ఈ బియ్యాన్ని శుభ్రం చేయడానికి నీళ్లను పోసి కడిగిన తర్వాత ఆ నీటిని పారబోస్తాము. బియ్యం కడిగిన నీళ్లు నిరుపయోగమని భావిస్తాం. కానీ బియ్యం కడిగిన నీళ్లు ఎంతో ఉపయోగపడేవని వాటిలో ఎన్నో పోషకాలుంటాయని డైటీషియన్లు చెప్తున్నారు. బియ్యం కడిగిన నీళ్ళతో ఆరోగ్య ప్రయోజనాలు అన్నాన్ని వండడానికి ముందు మూడుసార్లు బియ్యాన్ని కడిగి నీటిని పారబోసే వారు ముఖ్యంగా ఈ విషయాలను తెలుసుకోవాలని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్ళల్లో మినరల్స్, విటమిన్స్, అమైనో యాసిడ్స్, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాటి ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే పొరపాటున కూడా బియ్యం కడిగిన నీళ్లను పారిపోయరు. బియ్యం కడిగిన నీళ్ళతో చర్మ ఆరోగ్యం బియ్యం కడిగిన నీళ్లు మన చర్మ ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. బియ్యం కడిగిన నీటిలో కాటన్ లేదా శుభ్రమైన గుడ్డను ముంచి ముఖం పైన అప్లై చేయడం వల్ల ముఖం మెరుస్తుంది. ఈ నీటిని స్కిన్ ఫేషియల్ గా కూడా ఉపయోగించవచ్చని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్లతో ముఖం కడుక్కుంటే ముఖంపై ఉన్న ముడతలు తగ్గుతాయి. సహజంగా అందం కోసం కొరియన్స్ బియ్యం కడిగిన నీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు. బియ్యం కడిగిన నీళ్ళతో జుట్టు ఆరోగ్యం ఇక బియ్యం కడిగిన నీళ్లు మన జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్ళల్లో లావెండర్ ఆయిల్ ను కలిపి జుట్టును కడిగినట్లయితే మన జుట్టు బలోపేతం అవుతుంది. జుట్టు ఒత్తుగా పెరగడం మాత్రమే కాకుండా విపరీతంగా జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. బియ్యం కడిగిన నీళ్లలో ఉండే పోషకాల కారణంగా అవి తాగినా మంచే జరుగుతుంది. బియ్యం కడిగిన నీళ్ళతో బరువుకు చెక్ బియ్యం కడిగిన నీటిని తాగడం వల్ల కడుపులో మంట, విరోచనాలు వంటి సమస్యలు తగ్గుతాయి. ఈ నీటిలో కాస్త ఉప్పు, కాస్త నెయ్యి, కొంచెం మిరియాలపొడి కలుపుకొని తాగితే జీర్ణశక్తి మెరుగవుతుంది. బియ్యం కడిగిన నీళ్లను తాగడం వల్ల బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి మంచి చేస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇన్ని ప్రయోజనాలను చేకూర్చే రైస్ వాటర్ ను పారబోస్తే నష్టం జరిగేది మనకే..

# హెచ్చరిక: ఈ ఆహారాలు తిన్నారో విషంతో సమానం.. బకెట్ తన్నేస్తారు!



ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంతో మనం తీసుకుంటున్న కొన్ని ఆహారాలు, పానీయాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతి రోజూ సమతుల్యమైన ఆహారం తీసుకోవడంతో పాటు ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యమివ్వడం చాలా అవసరం అని నొక్కి చెప్పింది. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా, డబ్ల్యూహెచ్ఓ వివిధ రకాల అనారోగ్యకరమైన ఆహారాలను గుర్తించింది. వాటిని తినడం మానుకోవాలని సిఫార్సు చేసింది. ఈ ఆహారాలు ఆరోగ్య సమస్యలకు దోహదం చేస్తాయని, మొత్తం శ్రేయస్సును ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. తీపి పానీయాలు: ఈ పానీయాలలో సోడా, పండ్ల రసాలు, స్పోర్ట్స్ డ్రింక్స్ , ఎనర్జీ డ్రింక్స్ ఉన్నాయి. వీటిలో చక్కెర అధికంగా ఉంటుంది, ఇది బరువు పెరగడానికి, టైప్ 2 డయాబెటిస్‌కు, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. డబ్ల్యూహెచ్ఓ చక్కెర పానీయాలను వీలైనంత వరకు పరిమితం చేయాలని లేదా పూర్తిగా నివారించాలని సిఫార్సు చేస్తోంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు: ప్రాసెస్ చేసిన ఆహారాలలో ప్యాక్ చేసిన స్నాక్స్, రెడీ-టు-ఈట్ మీల్స్, ప్రాసెస్ చేసిన మాంసాలు (సాసేజ్‌లు, బేకన్ మొదలైనవి) , ఫాస్ట్ ఫుడ్ ఉన్నాయి. ఈ ఆహారాలలో సాధారణంగా ఉప్పు, చక్కెర మరియు అనారోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. అలాగే పోషకాలు తక్కువగా ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకోవడం గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు కొన్ని రకాల క్యాన్సర్‌లకు దారితీస్తుంది. డబ్ల్యూహెచ్ఓ ప్రాసెస్ చేసిన ఆహారాల వినియోగాన్ని తగ్గించాలని , తాజా, ప్రాసెస్ చేయని ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తోంది. ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉండే ఆహారాలు: ట్రాన్స్ ఫ్యాట్స్ అనేవి అనారోగ్యకరమైన కొవ్వుల రకం, వీటిని ఎక్కువగా ప్రాసెస్ చేసిన , వేయించిన ఆహారాలలో కనుగొనవచ్చు. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి . మంచి కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. డబ్ల్యూహెచ్ఓ ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉండే ఆహారాలను పూర్తిగా నివారించాలని సిఫార్సు చేస్తోంది. ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు: ఉప్పు ఎక్కువగా తీసుకోవడం అధిక రక్తపోటుకు దారితీస్తుంది, ఇది గుండె జబ్బులు, స్ట్రోక్‌కు ప్రధాన ప్రమాద కారకం. ప్రాసెస్ చేసిన ఆహారాలు, స్నాక్స్ , రెస్టారెంట్ ఆహారాలలో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. డబ్ల్యూహెచ్ఓ రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవాలని సిఫార్సు చేస్తోంది. శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు: శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లలో తెల్ల బియ్యం, తెల్ల బ్రెడ్, పాస్తా వంటివి ఉన్నాయి. వీటిలో ఫైబర్ , పోషకాలు తక్కువగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయి. ఇది బరువు పెరగడానికి, టైప్ 2 డయాబెటిస్‌కు దారితీస్తుంది. డబ్ల్యూహెచ్ఓ శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లను తక్కువగా తీసుకోవాలని, తృణధాన్యాలు, పండ్లు, కూరగాయల వంటి సంక్లిష్ట కార్బోహైడ్రేట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తోంది. వేయించిన ఆహారాలు: వేయించిన ఆహారాలలో కొవ్వులు , కేలరీలు అధికంగా ఉంటాయి. తరచుగా తినడం బరువు పెరగడానికి , ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. డబ్ల్యూహెచ్ఓ వేయించిన ఆహారాల వినియోగాన్ని పరిమితం చేయాలని , కాల్చిన, ఉడికించిన లేదా ఆవిరిలో ఉడికించిన ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తోంది. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు: డబ్ల్యూహెచ్ఓ సిఫార్సు చేసిన అనారోగ్యకరమైన ఆహారాలను నివారించడం ఆరోగ్యకరమైన జీవనశైలికి ఒక ముఖ్యమైన భాగం. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించుకోవడానికి కొన్ని సూచనలు చేసింది. ప్రాసెస్ చేయని, సహజమైన ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వండి: పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి ఆహారాలపై దృష్టి పెట్టండి. ఇంట్లోనే వంట చేసుకోండి: ఇంట్లో వంట చేయడం ద్వారా మీరు మీ ఆహార పదార్థాలను , వంట పద్ధతులను నియంత్రించవచ్చు. మీరు కొనుగోలు చేసే ఆహారాల లేబుల్స్‌ను జాగ్రత్తగా చదవండి . చక్కెర, ఉప్పు , అనారోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే ఆహారాలను నివారించండి. మీరు తినే ఆహారం పరిమాణంపై శ్రద్ధ వహించండి . అతిగా తినడం మానుకోండి. రోజూ వ్యాయామం చేయడం: ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. చక్కెర పానీయాలకు బదులుగా నీరు ఎక్కువగా త్రాగండి. ఈ మార్గదర్శకాలను అనుసరించడం ద్వారా, అనారోగ్యకరమైన ఆహారాలను నివారించడం ద్వారా, మీరు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని చిఊూ సూచించింది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం ఆరోగ్యకరమైన జీవనశైలిలో ముఖ్యమైన భాగమని గుర్తుంచుకోవాలని తెలిపింది.




# ఇడ్లీలో క్యాన్సర్ కారకాలు.. ఆరోగ్య శాఖ నివేదికలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి..!



ఇడ్లీ... పేరు వింటేనే నోరూరించే ఆహారం. దక్షిణ భారతదేశంలో ఇది ఒక ముఖ్యమైన ఆహారం మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఇష్టమైన అల్పాహారం కూడా. పేద, ధనిక అనే తేడా లేకుండా, చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ ఇడ్లీని సాంబార్‌తో కలిపి తినడానికి ఇష్టపడతారు. ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు మరియు ప్రోటీన్‌ను అందించే ఈ ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అంతేకాదు, ఇడ్లీని తయారు చేయడానికి నూనె లేదా ఎక్కువ మసాలాలు కూడా అవసరం లేదు. అందుకే చాలామంది ఆరోగ్యకరమైన అల్పాహారంగా ఇడ్లీని ఎంచుకుంటారు. కానీ, బెంగళూరు నగరంలో వెలుగులోకి వచ్చిన ఒక సంచలన విషయం ఇడ్లీ ప్రియులను షాక్‌కు గురిచేసింది. బెంగళూరులోని ఆరోగ్య శాఖ అధికారులు జరిపిన అధ్యయనంలో కొన్ని రెస్టారెంట్లు , వీధి వ్యాపారులు ఇడ్లీలను తయారుచేసే విధానం క్యాన్సర్‌కు కారణమయ్యే ప్రమాదం ఉందని తేలింది. ఈ వార్త ఇడ్లీ ప్రియులను తీవ్రగ్భ్రాంతిని గురిచేస్తుంది.ఆ బెంగళూరు ఆరోగ్య శాఖ అధికారులు నగరంలోని హోటళ్లు ,వీధి వ్యాపారులు ఇడ్లీలను ఎలా తయారుచేస్తున్నారో తెలుసుకోవడానికి ఒక ప్రత్యేక అధ్యయనం నిర్వహించారు. దీనిలో భాగంగా, నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ఇడ్లీ నమూనాలను సేకరించి ప్రయోగశాలలో పరీక్షించారు. ఈ పరీక్షల్లో విస్మృతపోయే విషయాలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనేక ఇడ్లీ నమూనాలలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నాయని అధికారులు గుర్తించారు. దాదాపు 500 ఇడ్లీ నమూనాలను పరీక్షించిన ఆరోగ్య శాఖ, వాటిలో 35 నమూనాలలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నాయని నిర్ధారించింది. ఈ రసాయనాలు వినియోగదారులలో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇంకా వందలాది నమూనాల పరీక్ష ఫలితాలు రావాల్సి ఉంది. ఈ ఫలితాలు ఇప్పుడు అందరిని ఆందోళన కలిగిస్తుంది.

# శరీరంలో హిమోగ్లోబిన్ తగ్గిందా.. ఆహారంలో ఇవి చేర్చుకోండి !

హిమోగ్లోబిన్ అనేది ఎర్ర రక్త కణాలలో కనిపించే ఒక ప్రోటీన్, ఇది ఊపిరితిత్తుల నుండి శరీరంలోని మిగిలిన భాగాలకు ఆక్సిజన్‌ను తీసుకువెళుతుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు, అలసట, బలహీనత , శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలకు దారి తీస్తుంది. ఇది శరీరానికి అత్యంత ముఖ్యమైనది. మారుతున్న జీవనవిధానంతో చాలామందిలో హిమోగ్లోబిన్ శాతం తగ్గిపోయి అనేక సమస్యలకు దారితీస్తుంది. ఈ నేపథ్యంలో దీనిని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడానికి అనేక మార్గాలు ఉన్నాయి, ఆహారం తీసుకోవడం వాటిలో ఒకటి. ఐరన్, ఫోలేట్ మరియు విటమిన్ ః12 అధికంగా ఉండే ఆహారాలు హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో సహాయపడతాయి.హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచే ఆహారాలు: మాంసం – పౌల్ట్రీ: హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడానికి ఐరన్ ప్రధానమైన పోషకం. ఇనుముతో కూడిన ఆహారం తినడం ద్వారా ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. దీనికి గొడ్డు మాంసం, కాలేయం , చికెన్ ముఖ్యంగా మంచి ఎంపికలు. సముద్రపు ఆహారం కూడా హీమ్ ఐరన్ యొక్క మంచి మూలం. సాల్మన్, ట్యూనా చేపలతో పాటు రొయ్యలు తీసుకోవచ్చు. ఇవి శరీరం సులభంగా గ్రహించగలదు. ఆకు కూరలు: ముదురు ఆకుపచ్చ కూరగాయలు ఐరన్ యొక్క మంచి మూలం, ఇది శరీరం హీమ్ ఐరన్ వలె సులభంగా గ్రహించదు. అయినప్పటికీ, ముదురు ఆకుపచ్చ కూరగాయలు ఇప్పటికీ ఐరన్ యొక్క విలువైన మూలం . సమతుల్య ఆహారంలో భాగంగా ఉండాలి. బచ్చలికూర, కాలే , బ్రోకలీ మంచి ఎంపికలు. చిక్కుళ్ళు నాన్-హీమ్ ఐరన్ యొక్క మంచి మూలం. బీన్స్, కాయధాన్యాలు , బఠానీలు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. గింజలు – విత్తనాలు: గింజలు , విత్తనాలు నాన్-హీమ్ ఐరన్ యొక్క మంచి మూలం. గుమ్మడికాయ గింజలు,



జీడిపప్పు, బాదం మంచి ఎంపికలు. తృణధాన్యాలు , రొట్టెలు వంటి కొన్ని ఆహారాలు ఐరన్‌తో బలవర్ధకం చేయబడతాయి. ఈ ఆహారాలు ఐరన్ యొక్క మంచి మూలం, ముఖ్యంగా మాంసం తినని వ్యక్తులకు. పండ్లు: సిట్రస్ పండ్లు, బెర్రీలు , ఎండుద్రాక్ష వంటి పండ్లు విటమిన్ సి అధికం. ఇది నాన్-హీమ్ ఐరన్ శోషణను మెరుగుపరుస్తుంది. ఎండు ద్రాక్ష, ఖర్జూరాలు, ప్రూనే వంటి ఎండిన పండ్లు ఐరన్ యొక్క సాంద్రీకృత మూలాలు. అయితే వీటిని తీసుకోవడం తోపాటు కొన్నింటికి దూరంగా ఉండాలి. కొన్ని ఆహారాలు ఐరన్ శోషణకు ఆటంకం కలిగిస్తాయి. ఈ ఆహారాలలో టీ, కాఫీ , పాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి: క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచడం ద్వారా హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. తగినంత నిద్రపోవడం మీ శరీరానికి ఎర్ర రక్త కణాలను తయారు చేయడానికి దోహదపడుతుంది. ఈ ఆహారాలను తీసుకోవడ వల్ల మీరు మీ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు . మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. అయినప్పటికీ, మీ హిమోగ్లోబిన్ స్థాయిల గురించి మీకు ఏవైనా ఆందోళనలు ఉంటే మీ వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం..

# ఐ బ్రోస్ థ్రెడ్డింగ్ చేయిస్తున్నారా? అయితే ఈ షాకింగ్ న్యూస్ మీ కోసమే!

చాలామంది మహిళలు ఐబ్రోస్ థ్రెడ్డింగ్ చేయిస్తూ ఉంటారు. అయితే ఐబ్రోస్ థ్రెడ్డింగ్ చేయించి ఒక మంచి షేప్ లో ఉంటే అందంగా ఉంటుందని మహిళలు భావిస్తారు. అయితే కనుబొమ్మలను థ్రెడ్డింగ్ చేయించడం అనర్థాలకు దారి తీస్తుందని చెబుతున్నారు. కనుబొమ్మలను థ్రెడ్డింగ్ చేయించడం వల్ల కళ్లపై ఉన్న సున్నితమైన చర్మానికి చిరాకు కలుగుతుందని. కొంతమందిలో కనుబొమ్మల వద్ద ఎర్రగా మారుతుందని, అసౌకర్యం కలుగుతుందని చెబుతున్నారు. ఐ బ్రోస్ చేయించుకునే ఈ ప్రమాదం కనుబొమ్మ ప్రాంతం చుట్టూ సున్నితమైన చర్మం ఉండడం వల్ల కనుబొమ్మలను షేప్ చేసేవారు సరిగ్గా చేయకపోతే ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉందని, చర్మం రంగు మారే సమస్య కూడా రావచ్చని చెబుతున్నారు. అంతేకాదు అన్నిటికంటే ముఖ్యంగా ఐబ్రోస్ చేయించుకుంటే జ్ఞాపకశక్తి బాగా తగ్గుతుందని, ఎక్కువగా దేనిని గుర్తు పెట్టుకోలేని పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నారు. కొందరిలో ఐబ్రోస్ చేయించుకున్నాక ఈ సమస్యలు వచ్చే అవకాశం కొందరిలో ఐబ్రోస్ చేయించుకున్న తర్వాత వాపు వచ్చే సమస్య కూడా ఉందని చెబుతున్నారు. సహజంగా ఐబ్రోస్ చేయడానికి ఉపయోగించేది దారమే కాబట్టి, ఇందులో రసాయనాలు వాడకం ఉండకపోయినప్పటికీ కొంతమందిలో ఇది అలర్జీలను కలిగిస్తుందని చెబుతున్నారు. ఐబ్రోస్ చేస్తున్న సమయంలో సాధారణంగా నొప్పి వస్తుందని చెబుతున్నారు. ఐ బ్రోస్ తో కొందరికి ఇన్ఫెక్షన్స్ ఐబ్రోస్ చేయడం వల్ల కనుబొమ్మల చుట్టూ ఉండే స్కిన్ పోర్స్ తెరుచుకుంటాయి.దీనివల్లనే అనేక రకాల ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. ఆ ఇన్ఫెక్షన్ మొటిమలుగా మారే అవకాశం కూడా ఉంటుంది. ఇక స్కిన్ పోర్స్ మూసుకోవడానికి ఏదైనా లోషన్ కానీ రోజ్ వాటర్ కానీ అప్లై చేయాలి మాత్రం ఐబ్రోస్ చేయించుకోవడం వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదని, ఈ ప్రక్రియ కనుబొమ్మలకు నిర్దిష్టమైన ఆకారాన్ని ఇస్తుందని, ముఖం యొక్క అందాన్ని మరింత పెంచుతుందని ఇది పూర్తిగా సహజమైనదని చెబుతున్నారు.ఎటువంటి రసాయనాలు ఉపయోగించకుండా చేసే ఈ ప్రక్రియలో ఎటువంటి ప్రమాదం ఉండదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# సినిమా



## సూర్య 'రెట్రో'.. 'సితార' పెద్ద ప్లానే..



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య హైలీ యాంటిసిపేటరీ మూవీ రెట్రోతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాలో పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తోంది. 2డీ ఎంటర్టైన్మెంట్స్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ గ్రాండ్ గా రూపొందిస్తున్నాయి. యాక్షన్, రొమాన్స్, ఎమోషనల్ అంశాలతో గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపొందుతున్న రెట్రో సినిమా నుంచి ఇప్పటికే గ్లింప్స్ రిలీజ్ అవ్వగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. అదే సమయంలో మూవీని సమ్మర్ కానుకగా మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ గా విడుదల చేయనున్నామని మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. అయితే రెట్రో తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్ ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ సొంతం చేసుకుంది. ఆ విషయాన్ని ఇటీవల నిర్మాత నాగవంశీ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. తాము అద్భుతాలు సృష్టించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రెట్రో రైట్స్ దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. దాంతోపాటు సూర్య వైల్డ్ పోస్టర్ ను రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు విషయం వైరల్ గా మారగా.. సితార దూకుడు ఓ రేంజ్ లో ఉందని అంతా కొనియాడుతున్నారు. అదే సమయంలో సూర్యకు ప్రీ డెబ్యూ గిఫ్ట్ ఇచ్చేందుకు నాగవంశీ ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. సితార బ్యానర్ పై సూర్య త్వరలోనే డైరెక్ట్ తెలుగు మూవీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న సూర్యకు ఇప్పుడు నాగవంశీ గిఫ్ట్ ఇవ్వనున్నారని చెబుతున్నారు. అయితే నాగవంశీ.. తెలుగులో గ్రాండ్ గా చిత్రాలను రిలీజ్ చేస్తుంటారు. కోలీవుడ్ స్టార్ హీరో లియో మూవీని భారీగా విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు అంతకుమించిన విధంగా ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే సూర్యకు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉంది. కానీ రీసెంట్ గా కంగువా మూవీతో అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఆయన రెట్రోపై ఆశలు పెట్టుకున్నారు. మంచి హిట్ కొట్టాలని చేస్తున్నారు. అదే సమయంలో తమ బ్యానర్ పై డైరెక్ట్ ఫస్ట్ తెలుగు మూవీ చేయనున్న సూర్యకు రెట్రోతో అడ్వాన్స్ గా హిట్ ఇవ్వాలని చేస్తోంది. రెట్రో విజయం సాధిస్తే.. ఆయన తొలి తెలుగు మూవీకి మంచి ఉపయోగమవుతుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.



## బాబోయ్ సామ్ 110 కేజీలు ఎత్తేసింది!

హీరోయిన్స్ సుకుమారంగా ఉంటారు, వారు ఎక్కువ సమయం ఎండలో ఉండలేరు, ఎక్కువ బరువు మోయలేరు, ఎక్కువ కష్టపడలేరు అనుకుంటారు. కానీ హీరోలతో సమానంగా వర్కౌట్స్ చేస్తారు అనే విషయం గతంలోనే చాలా సార్లు వెల్లడి అయింది. హీరోయిన్స్ స్లిమ్‌గా ఫిట్‌గా అందంగా ఉండటం కోసం హీరోలకు ఏమాత్రం తగ్గకుండా వర్కౌట్స్ చేస్తారు. ముఖ్యంగా సమంత వంటి స్టార్ హీరోయిన్స్ ప్రతి రోజు గంటల తరబడి జిమ్‌లో వర్కౌట్‌లు చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా సమంత చేసిన ఒక ఫీట్ సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. సమంత వంటి బక్క పలుచని అమ్మాయి 110 కేజీల బరువు ఎత్తడం మామూలు విషయం కాదు. ంశ్రీబనీ ఖీవజీట - ఢిల్లీ నుంచి కాకినాడ తీరానికి చేరుతారా? సాధారణంగా చేతులతో వెయిట్ లిఫ్ట్ చేస్తారు. అది కండలు రావడానికి ఉపయోగపడుతుంది. కానీ బాడీ మొత్తం ఫిట్‌గా ఉండాలంటే రకరకాలుగా వర్కౌట్స్ చేయాల్సి ఉంటుంది. తాజాగా సమంత తన హిప్‌తో బరువును ఎత్తింది. చేతులు, కాళ్ల మీద కూర్చుని పొట్ట, నడుము భాగంతో బరువు ఎత్తి అందరిని సర్‌ప్రైజ్ చేసింది. సమంత అలా పది ఇరవై కేజీల బరువు ఎత్తలేదు. ఏకంగా 110 కేజీల బరువు సునాయాసంగా ఎత్తింది. అంత బరువైన వెయిట్ లిఫ్ట్‌ను ఎలా ఎత్తారు అంటూ నెటిజన్స్ షాక్ అవుతున్నారు. సమంత చాలా ఫిట్‌గా ఉంటారు. ఆమె రెగ్యులర్‌గా గంటల తరబడి ఫిట్‌నెస్ కోసం వర్కౌట్‌లు చేస్తూ ఉంటారు అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోయిన్‌గా బాలీవుడ్‌కి పరిమితం అయిన సమంత కోలీవుడ్, టాలీవుడ్ సినిమాల్లో ఎప్పుడు నటిస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బాలీవుడ్ సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లను సైతం ఈమె చేస్తుందనే విషయం తెల్సిందే. నాగ చైతన్యతో విడాకుల తర్వాత పూర్తిగా బాలీవుడ్‌కి మారే ఆలోచనలో సమంత ఉంది అనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికి అక్కడే సినిమాలు, సిరీస్‌లు చేస్తుంది కనుక కచ్చితంగా బాలీవుడ్‌లోనే ఈమె సినిమాలు చేస్తుందేమో అనే అభిప్రాయంను ఇండస్ట్రీ వర్గాల వారు సైతం వ్యక్తం చేస్తున్నారు. సమంత టాలీవుడ్‌లో నటించేందుకు ఓకే చెప్తే ఇప్పటికీ వరుసగా సినిమా ఆఫర్లు వస్తాయి. ఫ్యామిలీ మ్యాన్ కొత్త సీజన్‌లో సమంత నటిస్తుందా అనే విషయమై అంతా చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కొత్త సీజన్‌కి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి సమంత ఉందా అనే చర్చ మొదలైంది. ఫ్యామిలీ మ్యాన్ కాకుండా మరో వెబ్ సిరీస్‌లో సమంత నటిస్తుంది. ఆ వెబ్ సిరీస్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సిటాడెల్ కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో సమంత ముందు ముందు మరిన్ని వెబ్ సిరీస్‌లను చేయాలనే ఆసక్తిని కనబర్చుతుందని సమాచారం అందుతోంది. సమంత బాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే సామ్ సినిమా అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి.



## ఢిల్లీ నుంచి కాకినాడ తీరానికి చేరుతారా?



ఆర్సీ 16 షూటింగ్ శరవేగంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లో షూటింగ్ జరుగుతోంది. క్రికెట్ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. రామ్ చరణ్ సహా ప్రధాన తారాగణమంతా షూట్ లో పాల్గొంటున్నారు. ఈ వారం తో ఈ షెడ్యూల్ పూర్తవుతుంది. తదుపరి షెడ్యూల్ రాజధాని ఢిల్లీలో మొదలవుతుంది. అక్కడ రెజ్లింగ్ కుస్తీ పోటీలకు సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరిస్తారని తెలుస్తోంది. ఇందులో చరణ్ సహా ప్రధాన తారాగణమంతా పాల్గొంటుంది. అక్కడ కొన్ని రోజుల పాటు నిరవధికంగా షూటింగ్ చేస్తారని సమాచారం. కుస్తీకి సంబంధించిన సన్నివేశాలకు ఢిల్లీకి సంబంధం ఉండటంతోనే బుచ్చిబాబు ప్రత్యేకంగా ప్లాన్ చేసి ఢిల్లీకి వెళ్తున్నాడు. అయితే ఇదే షెడ్యూల్ లో భాగంగా ఆ సన్ని వేశాలకు కంటున్యూటీగా కాకినాడలో కూడా మరికొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం. కాకినాడలో ఉప్పాడ బీచ్ సమీపంలో ఈ సన్నివేశాలకు సంబంధించి షూట్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిసింది. కాకినాడకు సంబంధించిన సన్నివేశాలు ఫ్లాష్ బ్యాక్ లో వస్తాయని మేకర్స్ నుంచి లీకులందుతున్నాయి. అవి ఎంతో సాహసోపేతంగా ఉంటాయని వినిపిస్తుంది. మొత్తానికి బుచ్చిబాబు తన స్థానిక ప్రాంతమైన కాకినాడ ఉప్పాడను మరో సారి తన సినిమాలో హైలైట్ చేయడం విశేషం. తొలి చిత్రం 'ఉప్పెన'లో చాలా భాగం షూటింగ్ ఉప్పాడ సమీపంలోనే చేసారు. ఆసినిమా మంచి విజయం సాధించింది. మళ్లీ ఇప్పుడు రెండవ సినిమా విషయంలోనూ బీచ్ నేపథ్యాన్ని ఎంపిక చేసుకుని అదే సెంటిమెంట్ ని రిపీట్ చేస్తున్నాడు. ఈ సినిమా విషయంలో చరణ్ అండ్ కో కాన్ఫిడెంట్ గా ఉన్న సంగతి తెలిసిందే.

## చిరూ కోసం వైజాగ్ పార్క్ హోటల్ లో అనిల్ మకాం



రాజమౌళి తర్వాత టాలీవుడ్ లో ఫ్లాప్ లేని డైరెక్టర్ గా అనిల్ రావిపూడి పేరు సంపాదించుకున్నాడు. ఇప్పటివరకు ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమాలన్నీ సూపర్ హిట్లే. కమర్షియల్ డైరెక్టర్ గా సక్సెస్ అయిన అనిల్ రావిపూడి ప్రతీ సినిమా కథను మొదలుపెట్టే ముందు ఓ విషయాన్ని సెంటిమెంట్ గా భావిస్తాడట. తన ప్రతీ సినిమా స్క్రిప్ట్ ను అనిల్ వైజాగ్ లోనే రాసుకుంటాడట. తనకు వైజాగ్ కు ఎంతో అనుబంధముందని, అందుకే ప్రతీ కథ కోసం వైజాగ్ లోనే మకాం వేస్తానని చెప్పిన అనిల్, స్క్రిప్ట్ పూర్తయ్యాక సింహాచలం అప్పన్న స్వామి, సంపత్ వినాయక స్వామి దగ్గర స్క్రిప్ట్ పెట్టి పూజ చేయించి వారి ఆశీస్సులతోనే సినిమాను మొదలుపెడతానని గతంలో చాలా సార్లు చెప్పాడు. ఇప్పటివరకు తాను తీసిన ప్రతీ సినిమా స్క్రిప్ట్ వైజాగ్ లోనే పుట్టిందని, ప్రతీ సినిమా తనకు బ్లాక్ బస్టర్ ను అందించి తనని సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ని చేసిందని చెప్పిన అనిల్ ఇప్పుడు మరోసారి వైజాగ్ లో మకాం వేశాడు. రీసెంట్ గా సంక్రాంతికి వస్తున్నాం సూపర్ హిట్ తర్వాత అనిల్, మెగాస్టార్ చిరంజీవితో నెక్ట్స్ మూవీని చేయనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే వైజాగ్ వెళ్లిన అనిల్ పార్క్ హోటల్ లో ఇవాళ్టి నుంచి మెగాస్టార్ సినిమా కోసం స్క్రిప్ట్ ను రెడీ చేసే పనిలో ఉండనున్నాడు. త్వరలోనే స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసి మూడు నాలుగు వారాల్లో చిరంజీవికి ఫైనల్ నెరేషన్ ఇవ్వనున్నట్టు అనిల్ ఆల్రెడీ చెప్పాడు. చిరంజీవితో తాను చేయబోయే సినిమా అందరి అంచనాలను అందుకునేలా ఉంటుందని అనిల్ చెప్పాడు. ఇదిలా ఉంటే ఇప్పుడు మెగా ఫ్యాన్స్ ఫోకస్ మొత్తం అనిల్ రావిపూడి పైనే ఉంది. ఇప్పటికే వెంకీ, బాలయ్యతో మంచి ఎంటర్టైనర్ మూవీస్ చేసిన అనిల్, చిరూ కామెడీ టైమింగ్ ను వాడుకుని ఎలాంటి కామెడీని పండిస్తాడో అని చూడ్డానికి అందరూ వెయిట్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాను నెక్ట్స్ ఇయర్ సంక్రాంతి రిలీజ్ టార్గెట్ గా తెరకెక్కనుంది.






# అయోమయం గందరగోళం

- కొందరి పేర్లు గల్లంతు మరికొందరివి తప్పుడు అడ్రస్ లు
- అడ్రస్ లు దొరకడం లేదంటూ చేతులెత్తేసిన బీ ఎల్ ఓలు
- అధికారుల పర్యవేక్షణ లోపం ఏంట్రీలో నిర్లక్ష్యం
- ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల ఆగచాట్లు

పెద్దపల్లి ఫిబ్రవరి 28,.: అయోమయం గందరగోళం మధ్యన ఉదయం 8 గంటలకు ఎమ్మెల్సీ పట్టభద్రులు, టీచర్ల ఎన్నికలు ప్రశాంతంగా ప్రారంభమైన అధికారుల నిర్లక్ష్యంతో కొత్తగా తమ పేర్లు నమోదు చేసుకున్న వారు, పాత పట్టభద్రుల ఎన్రోల్మెంట్ విషయంలో పలు లోపాలు స్పష్టంగా కనిపించాయి. ఇందులో కొందరి పేర్లు గల్లంతు కాగా మరికొందరివి తప్పుడు అడ్రస్ లతో నమోదు చేయడం గమనార్హం. దీంతో అడ్రస్ లు దొరకడం లేదంటూ బీ ఎల్ ఓలు చేతులెత్తేశారు. ఫోన్ ద్వారా అడ్రస్ లు వాకబు చేసుకోగా అమర్ నగర్ కు చెందిన ఓ పట్టభద్రుని అడ్రస్ సుభాష్ నగర్ లోని మరో అడ్రస్ పేరు మీద రావడం విశేషం. మరి కొందరి అసలు ఓటరుగా నమోదు చేయనే లేదు. బీఎల్ ఓ లు కూడా రేపు పోలింగ్ ఉందనగా మరునటి రోజు పోలింగ్ చిట్టీలు పంపిణి చేయడం కొసమెరుపు.పట్టభద్రులకు ఆయా అభ్యర్థుల నుండి దండిగా ఫోన్ లు, మెసేజ్ లు వచ్చినా పోలింగ్ చిట్టీలు రాకపోవడంతో సదరు ఓటర్లు కూడా పట్టనట్లుగా వ్యవహారించారు.మూడు నెలల ముందు నుండేజిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాలుఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన మూడు నెలల ముందు నుండే జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష పలు శాఖల అధికారులు, సిబ్బందితో నిత్యం సమీక్షలు, సమావేశా లు నిర్వహించడం గమనార్హం. ఎక్కడ ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులకు పలు మార్లు ఆదేశాలు జారీ చేశారు. కొత్త ఓటర్ల నమోదుపై కూడా ఆయా నమోదు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టినా, అధికారుల నిర్లక్ష్యం మూలంగా తూతు మంత్రంగానే చేశారు. పేర్ల నమోదు మొదలుకొని, అడ్రస్ ల వరకు అంతా తప్పుల తడకనే. ఇక బీఎల్ ఓ ల విషయమైతే మరీ అధ్వానంగా మారింది. కరెక్ట్ అడ్రస్ లు ఉన్న వారికి ఫోన్ లు చేసి వారి వద్దకే పిలిపించుకొని ఓటరు చిట్టీలు అందిం చారు. మీ ఇష్టం ఉంటే వచ్చి తీసుకెళ్లండి అనే తరహాలో ఓటర్లతో సంభాసించడం కూడా అధికారుల నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నది. జిల్లాలో దాదాపు 31 వేల గ్రాడ్యుయేట్ ఓటర్స్, 1100 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారు. ఎన్నికల భాధ్యతలు తీసుకున్న అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయడం మరిచి పోయారు. అక్కడ అడ్రస్ ల నమోదు, ఇక్కడ బీఎల్ ఓల పనితీరుపై పలువురు పట్టభద్రులు ఆగ్రహం వ్యక్తం చేయడం పలు పోలింగ్ కేంద్రాల వద్ద కనిపించింది. దీనిపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించా లని పలువురు పట్టభద్రులు కోరుతున్నారు.ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పరిస్థితి ఎలా ఉంటుందోనని పలువు రు చర్చించుకోవడం కనిపించింది.కాంగ్రెస్ నుండి ఓటుకు రూ. 1500 అంటూ జోరుగా ప్రచారంకాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయించే బాధ్యతను ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలకు అప్పగించా రు. ఇక వారి వద్ద ఉన్న డేటా మేరకు సదరు ఓటరుకు రూ. 1500 పంచినట్లుగా విశ్వసనీయ సమాచారం. అయితే పలువురు అడ్రస్ లు తప్పుగా నమోదు కావడం, మరో వార్డుకు వెళ్లడంతో సదరు ఇంచార్జ్ లకు డబ్బుల పంపిణి విషయంలో తలనొప్పి గా మారిందనే ప్రచారం జోరుగా సాగింది. పలువురు పట్టభద్రులకు ఫోన్ ద్వారా పిలిచి డబ్బులు ఇచ్చారని, మరికొందరు తమ పేర్లు లిస్టులో లేదంటూ, ఆయా ఇంచార్జిలను కలవండంటూ చేతులు దులుపుకోవడం గమనార్హం. ఇక గ్రామాల్లో పట్టభద్రులకు రూ. వెయ్యి చొప్పున పంపిణి చేయగా, మరి కొంతమందికి రూ. 2 నుంచి రూ. 4 వేల వరకు పంపిణి చేసినట్లు జోరుగా ప్రచారాలు సాగాయి.డబ్బులు పంచుతున్నా రంటూ బీజేపీ నాయకుల ఆందోళనజూలపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ నాయకులు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారంటూ బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు.ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. స్థానిక పోలీసులు వారికి మద్దతుగా ఉన్నారంటూ ఏసీపీకి ఫోన్ లో ఫిర్యాదు చేశారు. పోలింగ్ చిట్టీలు పంచుతున్న నాయకుల జేబులు పరిశీలించండి అంటూ పోలీసులు మీద సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలుఉదయం 8 గంటలకు ప్రాంభమైన ఎమ్మెల్సీ ఎన్నికలు అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగాయి. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లాలో డిసిపీ చేతన ఆధ్వర్యంలో ఏసీపీ గజ్జి కృష్ణ పర్యవేక్షణలో భారీ బందోబస్త్ మధ్యన టీచర్లు, పట్టభద్రుల ఎన్నికల్లో ఓటర్లు ఓట్లు వేశారు. కాగా ఉదయం 10 గంటల వరకు గ్రాడ్యుయేట్స్ ఎన్నికల లో పురుషులు 1467 మంది, మహిళలు 621 మొత్తం 2088 మంది ఓటర్లు అనగా 6.73 శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 100 మంది, మహిళలు 52 మొత్తం 152 మంది ఓటర్లు అనగా 13.68 శాతం పోలింగ్ జరిగింది. కాగా పోలింగ్ ముగిసే సమయానికి పట్టభద్రులు 68 శాతం వరకు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు.

## ఢిల్లీలో ఏరియాలకు పేర్లు మార్పు

### బీజేపీ సూచించిన కొత్త పేర్లు ఇవే

ఢిల్లీ,ఫిబ్రవరి 28, ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. 27ఏళ్ల తర్వాత హస్తినలో కమలం పార్టీ అధికారంలోకి రావడం విశేషం.బీజేపీ ప్రభుత్వం వచ్చిందో లేదో అప్పుడే మార్పులు మొదలయ్యాయి. తాజాగా ఢిల్లీలో ఏరియాల పేర్లు మార్చాలనే డిమాండ్ ను తెరపైకి తెచ్చారు అధికార పార్టీ ఎమ్మెల్యేలు. ఢిల్లీలోని నజఫ్ ఘర్ ను నహర్ ఘర్ గా, మహమ్మద్ పూర్ ను మాధవపురంగా, ముస్తఫాబాద్ ను శివ్ విహార్ గా పేర్లు మార్చాలని బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.దేశంలోని పలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పలు నగరాల పేర్లు మార్చిన సంగతి తెలిసిందే. యూపీలో అలహాబాద్ ఇప్పుడు ప్రయాగ్ రాజ్ అయ్యింది.

ఈ క్రమంలో ఇ తర రాష్ట్రాల్లో ఇదే తరహా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మొఘల్ పాలకులతో సంబంధం ఉన్న పేర్లను మార్చాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.సౌత్ ఢిల్లీ నియోజకవర్గంలోని మహమ్మద్ పూర్ పేరుని ఆర్కే పురంగా మార్చాలని అనిల్ శర్మ డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి సభలో ప్రతిపాదన పెడతానని ఆయన చెప్పారు పేరు మార్పునకు సంబంధించి ప్రజలు చాలా కాలంగా ధీమా గా ఉన్నారు.

## కిషన్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం

### ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ ఫిబ్రవరి 28, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యమని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఒక తెలంగాణ బిడ్డగా తన వంతు కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్రెడ్డిని కోరితే ఆయన బాధ్యతా రాహిత్యంగా తప్పించుకునేలా మాట్లాడుతున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా..? నేనా..? అంటూ వ్యాఖ్యానించారు. మతచిచ్చు పెట్టే బీజేపీ తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదు. పరమత సహనంతో మెలిగే తెలంగాణలో బీజేపీ ముఖ్యమంత్రి అనే మాటను ప్రజలు కలలో కూడా ఊహించలేరు. అవన్నీ పగటి కలలేనని అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ బిడ్డలుగా రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులు వచ్చేలా కృషి చేయాలని కోరితే పెడర్థాలు తీస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వద్ద నిధులు లేవని... మమ్మల్ని అడిగి హామీలిచ్చారా..? అంటూ కిషన్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదం .రాజకీయాల్లో ఒక పార్టీ మరో పార్టీతో చర్చించి హామీలిస్తాయా..? తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని భిక్ష అడగగడం లేదు. రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులు పొందడం మా హక్కు అని అడిగితే చులకనగా మాట్లాడుతారా..? ×రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాల్సిన కేంద్రం రాష్ట్రంపై వివక్ష చూపిస్తుంటే, మౌనం వహించిన కిషన్రెడ్డి బాధ్యతా రాహిత్యంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం దురదృష్టకరమని అన్నారు.

## జాలర్ల బోటుకు అగ్నిప్రమాదం.. ప్రాణాలతో బయటపడ్డ 20 మంది

ముంబై: మహారాష్ట్రలోని అలీబాగ్ వద్ద సముద్రంలో మత్స్యకారుల బోటుఅగ్ని ప్రమాదానికి గురైంది. శుక్రవారం తెల్లవారుజామున 3 నుంచి 4 గంటల మధ్య ఈ ప్రమాదం జరిగింది. 80 శాతం బోటు ఆ ప్రమాదంలో కాలిపోయింది. అయితే బోటులో ఉన్న జాలర్లు సురక్షితంగా ఉన్నారు. ఎవరికీ గాయాలు కాలేదు. అందర్నీ రక్షించినట్లు అధికారులు చెప్పారు. అగ్ని ప్రమాదానికి గురైన బోటు నుంచి భారీగా పొగ, మంటలు వ్యాపించాయి. దేని వల్ల ప్రమాదం జరిగిందో ఇంకా స్పష్టంగా తెలియదు. బహుశా షార్ట్‌సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. బోటులో ఉన్న చేపల వల వల్ల .. వేగంగా మంటలు వ్యాపించినట్లు భావిస్తున్నారు. మండుతున్న బోటును గుర్తించిన స్థానిక జాలర్లు.. అధికారుల్ని అప్రమత్తం చేశారు. అయితే వెంటనే ఆ బోటును తీరానికి తీసుకువచ్చి మంటల్ని ఆర్పారు. సకారాక్షి గ్రామానికి చెందిన రాకేశ్ మూర్తికి ఆ బోటు చెందినట్లు పోలీసులు వెల్లడించారు.

## బద్రీనాథ్ ఘటన బాధాకరం: ఉత్తరాఖండ్ సీఎం



చమోలీ: ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో ఇవాళ మంచు చరియలు విరిగిపడ్డాయి. ఆ ప్రమాదంలో సరిహద్దు రహదారుల సంస్థకు చెందిన సుమారు 50 మంది వరకు ఆ కొండచరియల్లో చిక్కుకున్నారు. బద్రీనాథ్ క్షేత్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న బోర్డర్ గ్రామం మానా వద్ద ఈ ఘటన జరిగినట్లు చెబుతున్నారు. ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామీ ఈ ఘటన పట్ల స్పందించారు. ఆ ఘటన బాధాకరమన్నారు. రిలీఫ్, రెస్క్యూ ఆపరేషన్ వేగంగా చేపట్టినట్లు వెల్లడించారు. కార్మికులు క్షేమంగా ఉండాలని ఆయన భగవాన్ బద్రీనాథ్‌ను ప్రార్థించారు.మొత్తం 57 మంది వర్కర్లు మంచు చరియల్లో చిక్కుకున్నారు. దీంట్లో ఇప్పటి వరకు 16 మందిని రక్షించారు. మానా గ్రామంలోని ఆర్మీ క్యాంపుకు వాళ్లను చేర్చారు. గురువారం రాత్రి బీఆర్వో క్యాంపులో 57 మంది రోడ్డు కార్మికులు ఉన్నారు. రెస్క్యూ ఆపరేషన్‌కు చెందిన ఫోటోలను రిలీజ్ చేశారు. రెస్క్యూ ఆపరేషన్‌లో మొత్తం 65 మంది వరకు పాల్గొన్నారు. కొన్ని గంటల నుంచి ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే తీవ్రమైన మంచు తుఫాన్ వల్ల .. రెస్క్యూ చర్యలకు ఆటంకం కలుగుతోంది. బలమైన గాలితో పాటు అధిక స్థాయిలో మంచుకురుస్తోంది. రోడ్లన్నీ మూసుకుపోయాయి. స్నో కట్టర్‌లతో రోడ్లను ఓపెన్ చేస్తున్నారు.

## ఆయుధాల అప్పగింతకు ఇదే చివరి అవకాశం.. గడువు పొడిగించిన మణిపూర్ గవర్నర్

ఇంఫాల్: మణిపూర్ ప్రజలు ఆయుధాలను అప్పగించేందుకు ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా చివరి అవకాశం ఇచ్చారు. ప్రజలు స్వచ్ఛందంగా ఆయుధాలు అప్పగిస్తుండటంతో గడువును పొడిగించారు. ఫిబ్రవరి 20 నుంచి అమలులోకి వచ్చిన వారం రోజుల గడువు గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో ఈ గడువును మార్చి 6 సాయంత్రం 4 గంటల వరకు గవర్నర్ పొడిగించారు. కొండ, లోయ ప్రాంతాల ప్రజలు అదనపు సమయం కోరడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.



'స్వచ్ఛందంగా ఆయుధాలను అప్పగించడానికి ఏడు రోజుల గడువు ముగిసింది. ఈ వ్యవధిని పొడిగించాలని లోయ, కొండ ప్రాంతాల ప్రజల నుంచి అభ్యర్థనలు వచ్చాయి. ఈ అభ్యర్థనలను నేను పరిగణనలోకి తీసుకున్నా. మార్చి 6 సాయంత్రం 4 గంటల వరకు గడువును పొడిగించాలని నిర్ణయించుకున్నా' అని అందులో పేర్కొన్నారు.కాగా, పొడిగించిన గడువులోగా భద్రతా దళాల నుంచి దోచుకున్న, చట్టవ్యతిరేకంగా కలిగి ఉన్న ఆయుధాలను అప్పగించే వారిపై ఎలాంటి శిక్షార్హమైన చర్యలు తీసుకోబోమని గవర్నర్ అజయ్ కుమార్ భల్లా మరోసారి భరోసా ఇచ్చారు. 'శాంతి, మత సామరస్యం, మన యువత భవిష్యత్తు, మన సమాజ భద్రతకు దోహదపడటానికి సంబంధిత ప్రతి ఒక్కరికీ ఇదే చివరి అవకాశం' అని తాజా ప్రకటనలో స్పష్టం చేశారు.మరోవైపు 2023 మే నుంచి మణిపూర్‌లోని మైతీ, కుకీ జాతుల మధ్య ఏడాదిన్నర కాలం పైగా ఘర్షణలు కొనసాగాయి. హింసాత్మక సంఘటనల్లో 250 మందికి పైగా మరణించగా వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఫిబ్రవరి తొలి వారంలో సీఎం ఎన్ బీరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను కేంద్రం విధించింది.

## ఆయా రంగాల్లో బీసీలకు 46 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే : ఎమ్మెల్సీ కవిత

నాగర్‌కర్నూల్ : బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో వేర్వేరుగా 46 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. అయితే ఈ మూడింటికి సంబంధించి వేర్వేరు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు కవిత. నాగర్‌కర్నూల్ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరు బిల్లులను పెట్టాలి. ఒకటే బిల్లు పెడితే మొదటికే మోసం వస్తుందని తొలి నుంచి నేను వాదిస్తున్నాను. ప్రభుత్వం దిగొచ్చి మూడు బిల్లులను పెట్టాలి. మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో నిలవదు అని కవిత పేర్కొన్నారు.కాంగ్రెస్ చేపట్టిన కుల సర్వే తప్పుల తడఖగా ఉంది. 2014లో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలింది. ఇప్పుడు కాంగ్రెస్ చేసిన సర్వేలో 46 శాతం బీసీలు ఉన్నట్లు తేలింది. ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలి. కుల సర్వేపై ప్రభుత్వం విస్తృత ప్రచారం ఎందుకు కల్పించలేదు..? తప్పుడు లెక్కలతో బీసీల జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిస్తుందని ధ్వజమెత్తారు.స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరం. చట్టసభల్లో బీసీలు ఎంత మంది ఉన్నారో చూస్తే పరిస్థితి అర్థమవుతోంది.

## పీఎంసీ ఛానల్ ఈడీ నవకాంత్ బెయిల్ రద్దు చేయాలి : లైంగికదాడి బాధితురాలు




ఖైరతాబాద్, ఫిబ్రవరి 28 : పీఎంసీ ఛానల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవకాంత్ బెయిల్ రద్దు చేయాలని లైంగిక దాడికి గురైన బాధితురాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తనకు జరిగిన అన్యాయాన్ని సోమాజికగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించి తెలిపింది.2021 జనవరి 1న బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లో పీఎస్ఎస్ఎమ్ మీడియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీఎంసీ యూట్యూబ్ ఛానల్ ఆఫీసులో రిసెప్షనిస్టుగా విధుల్లో చేరాను. కొద్ది రోజుల తర్వాత ప్రోగ్రాం ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు ఇచ్చారు. ఛానల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవకాంత్‌తో కలిసి పలువురు ఆధ్యాత్మికవేత్తలు, ఆ అంశాలకు సంబంధించిన ఇంటర్వ్యూలకు వెళ్లేదాన్ని. 2022 అక్టోబర్ 8న నవకాంత్ ఓ కారులో ఒక ఇంటర్వ్యూ కోసం బేగంపేటలోని రాఘవేంద్ర గెస్ట్ హౌస్‌కు తీసుకెళ్లారు. ఇంటర్వ్యూ చేయాల్సిన వ్యక్తి వస్తాడని సమయం పడుతుందని అక్కడే కూర్చోబెట్టాడు. సాయంత్రం 6 గంటల సమయంలో తాను వేచి ఉన్న గదికి వచ్చిన నవకాంత్ బలవంతంగా కాళ్లు, చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి లైంగిక దాడికి పాల్పడ్డాడ్డు. సాయంత్రం 7 గంటల సమయంలో మంచినీరు అందించి తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి వెళ్లిపోయాడు. అతని మాటలు నమ్మి తాను ఎవరికీ విషయాన్ని చెప్పలేదని బాధితురాలు వాపోయారు.ఆ తర్వాత తరచూ తనను ఆఫీసు నుంచి ఇంటివద్ద కారులో డ్రాప్ చేస్తుండే వాడని, ఆదివారాలు సైతం ఆఫీసుకు రమ్మనేవాడని, ఆ సందర్భంలో సిబ్బంది ఎవరూ లేని సమయంలో ఆరుసార్లు తనతో కామ వాంఛ తీర్చుకున్నాడు. రోజులు గడిచినా పెళ్లి ప్రస్తావన రాకపోవడంతో అతన్ని నిలదీశాను. దీంతో గత ఏడాది జూన్ 10న ఆఫీసులో పనిచేసే నటరాజ్ అనే వ్యక్తితో కలిసి తనను కారులో కేబీఆర్ పార్క్‌కు తీసుకెళ్లాడు. అక్కడ నుంచి నటరాజ్ అనే వ్యక్తి ని పంపించేసి తనను పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదని చెప్పాడు. ఎందుకు చేసుకోరని నిలదీయడంతో తీవ్రంగా కొట్టాడు. కొద్ది రోజులకు నవకాంత్‌కు అప్పటికే వివాహం జరిగినట్లు తన దృష్టికి వచ్చింది. దీంతో పిఎంసి కార్యాలయంలోనే అందరి ముందు నిలదీశానని, అక్కడే ఉన్న చానల్ యాంకర్ ప్రొడ్యూసర్, అతని స్నేహితురాలైన మిట్టపల్లి రజిత పోలీసులు, మీడియాకు చెబితే తనపై లైంగిక దాడి జరిపినప్పటి వీడియోలు, ఫోటోలు తమ వద్ద ఉన్నాయని వాటిని బయట పెడతామంటూ బెదిరించారు. వారి బెదిరింపులకు వెరవకుండా గత ఏడాది డిసెంబర్ 16న పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడిపై 376, 341, 506, 323 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద (ఎఫ్ఐఆర్ నెం. 1154/2024) కేసులు నమోదు చేశారని బాధితురాలు తెలిపారు.ఇప్పటి వరకు పోలీసులు అతనిపై సరైన చర్యలు తీసుకోలేదు. నిందితుడు కోర్టు నుంచి బెయిల్ తెచ్చుకొని బయట తిరుగుతున్నాడు. ఇప్పటికే కమిషనర్, డీసీపీలను కలిశానని, కానీ సరైన స్పందన లేదు. కనీసం తనపై లైంగిక దాడికి పాల్పడిన వీడియోలు, ఫోటోలు ఉన్నాయని చెబుతున్న అతని ఫోను సైతం సీజ్ చేయలేదు. ఆధ్యాత్మికత పేరుతో ఏర్పాటు చేసిన ఛానల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఓ ఆడపిల్లపై అఘాయిత్యం చేస్తే పట్టించుకునే వారే లేరు. తక్షణమే నవకాంత్ బెయిల్ రద్దు చేయాలని, అతనికి వంత పాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి స్పందించి ఈ కేసు పై విచారణ జరిపించి తనకు న్యాయం చేయాలని బాధితురాలు వేడుకున్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో తెలంగాణ జైళ్ల శాఖ నంబర్ వన్

సైదాబాద్, ఫిబ్రవరి 28 : దేశంలోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలో తెలంగాణ జైళ్ల శాఖ ముందుందని తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ డైరెక్టర్ వివి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం చంచల్‌గూడ జైళ్ల శాఖ ఆవరణలోని ఆడిటోరియంలో జరిగిన జైళ్ల శాఖ సిబ్బందికి ఆధునిక ఎలక్ట్రానిక్స్ గ్యాడ్జెట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.జ్యుడిషియల్, జైలు, పోలీసు, ఫోరెన్సిక్ శాఖలు సమన్వయంతో పని చేయడం ద్వారా నేరాలను అదుపు చేయడంతో పాటు వాటిని నివారించడానికి బోధపడుతుందన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విప్లవాత్మక మార్పులు జైళ్ల శాఖలో వచ్చాయన్నారు. దేశంలో ఐదు రాష్ట్రాల్లోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్న దక్షిణాది రాష్ట్రాలతో పాటు గుజరాత్ రాష్ట్ర జైళ్ళు ఉన్నాయని, ఈ రాష్ట్రాలు మిగతా రాష్ట్రాల జైళ్ళకు ఆదర్శంగా నిలిచాయని శ్రీనివాసరావు పేర్కొన్నారు.జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ.. జైళ్ల శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని జైళ్లలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పరికరాలను అందజేస్తున్నామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీలు శ్రీనివాస్,రాజేష్, డిఐజీ సంపత్ సంపత్, జైళ్ల శాఖ అధికారులు, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణవరంలో టోల్ ప్లాజా వద్ద ఎద్దుల తో వెళ్తున్న కంటైనర్ పట్టివేత



కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం నేషనల్ హైవే టోల్ ప్లాజా వద్ద బుధవారం అనుమతులు లేకుండా 48 ఎద్దులతో వెళ్తున్న లారీ కంటైనర్ అదుపులో తీసుకున్నట్లు కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ కుమార్ తెలిపారు. ఈ ఎద్దులతో వస్తున్న కంటైనర్ విజయనగరం జిల్లా అలమండ సంత నుండి కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ కి వెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎద్దులను సంరక్షణ నిమిత్తం గోకవరం మండలం కృష్ణుని పాలెం గోసాల కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## పదవి విరమణ పొందిన ఎర్ హెడ్ కానిస్టేబుల్ బి. గంగా ధరప్ప ను సన్మానించిన

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



కర్నూలు(విజయ సారథి):సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు. ఈ సంధర్భంగా శుక్రవారం పదవి వీరమణ పొందిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ బి . గంగాధరప్ప ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, ఏ ఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , స్పెషల్ బ్రాంచ్ సిఐ లు కేశవ రెడ్డి, తేజ మూర్తి, ఆర్ ఐ లు జావేద్ , నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## వలస నివారణ కొరకు నాబార్డ్ చేపట్టిన వాటర్ షెడ్ కార్యక్రమాలు

నంద్యాల(విజయ సారథి):నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం, కలసట్ల, ఎర్రగుంట్ల పల్లెల గ్రామాలలో, నాబార్డ్ ఆర్థిక సహాయంతో, ఎస్ఆర్ ఈడి సంస్థ ఆధ్వర్యంలో, వాటర్ షెడ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ గ్రామంలో చాలామంది భూమిలేని నిరుపేదలు వలసలు వెళ్లే వాళ్లను ఈ వాటర్ షెడ్డు పనుల ద్వారా పనులు కల్పించి, వలసలు నివారించడానికి చర్యలు చేపడుతున్నారు. రైతుల పొలాలలో మాట్టికత్వలు, రాళ్ల కట్టలు నిర్మించడం. పనిచేయటం గ్రామ నిరుపేదలందరూ వల్సలు వెళ్లకుండా, తమ గ్రామంలోని పని దొరకడంతో గ్రామ వాటర్ షెడ్ కమిటీ ఆనందాన్ని వెల్లడి చేసింది. నాబార్డ్ ,ఎస్ ఆర్ ఈ డి సమస్థ లకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమము నాలుగు సంవత్సరాల వరకు కొనసాగుతుంది. కలసట్ల, ఎర్రగుంట్ల పల్లె గ్రామంలో ,వెయ్యి హెక్టర్ పొలములలో పనులు చేయుటకు ,నాబార్డు వాటర్ షెడ్ మంజూరు చేయడం జరిగింది. పొలాల్లో పని చేయడమే కాకుండా, గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక సహాయం చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకోవడానికి ,కాయగూరల, బట్టల , కిరాన్ షాపు ,ఇస్తిరి, టీ కొట్టు పెట్టుకోవడానికి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు గ్రామ వాటర్ షెడ్ కమిటీ తెలియజేస్తుంది. అంతేకాకుండా కరువు పారదోలుటకు, భూగర్భ జలాలను పెంచే విధంగా, భూమి సారవంత కొరకు చర్యలు తీసుకోవడం వాటర్ షెడ్ యొక్క ముఖ్య లక్షణాలని తెలియజేశారు. ఇందులో భాగంగా చెట్లను నాటడం ,పండ్లు చెట్లను పంపిణీ చేసే కార్యక్రమం, డిప్ ఇరిగేషన్ కార్యక్రమం రైతులకు ఇవ్వడం జరుగుతుంది. వాటర్ షెడ్ కమిటీ ఈ అవకాశం మా గ్రామానికి వచ్చినందుకు ఆనందంగా ఉందని తెలియజేశారు .కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా నాబార్డ్ అధికారులు ప్రతినెల పర్యవేక్షణ చేపడతారని ఈ కార్యక్రమంలో పారదర్శకత్వం ఉండేలాగా కమిటీ పూర్తి బాధితులు తీసుకుంటుందని స్పష్టం చేశారు.



## త్రాగునీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదు

### ప్రజలు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

ఆత్మకూరు/నంద్యాల(విజయ సారథి):ఆత్మకూరు పట్టణంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో కొళాయి త్రాగునీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో కొళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా కలుషితంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆత్మకూరు పురపాలక సంఘంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో సరఫరా అయ్యే త్రాగునీటిలో నీరు కలుషితం కాలేదన్నారు. ఆత్మకూరు పురపాలక సంఘానికి వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరియు 35 బోర్ వెల్స్ ద్వారా నీరు సరఫరా అవుతోందన్నారు. ప్రజలకు ఎక్కడ నుంచి నీరు సరఫరా అవుతుందో ఆయా ప్రాంతాల్లోని ప్రతిచోట పైప్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపించి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ల్యాబ్ టెస్టుల్లో నీరు



కలుషితమైనట్లు నిరూపణ కాలేదని కలెక్టర్ తెలిపారు. కలుషిత నీరు సరఫరా కావడం లేదని ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో వైద్య సిబ్బంది 24 గంటల పాటు వుండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో, డిసిహెచ్ఎస్ లను కలెక్టర్ ఆదేశించారు. 19 ఆర్ఓ ప్లాంట్ ల సరఫరా అయ్యే నీటి నమూనాలు కూడా పరీక్షల నిమిత్తం కర్నూలు రీజినల్ ల్యాబ్ కు పంపించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు పురపాలక సంఘంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి పరిశుభ్రత మెరుగు పరచాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును కలెక్టర్ ఆదేశించారు. ×ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, ఆర్డీఓ నాగజ్యోతి, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. జఫరూళ్ళ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగపతినగరంలో ఉచితంగా చికెన్ ఫ్రై అండ్ ఎగ్ పంపిణీ



కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లాకిర్లంపూడి మండలం జగపతినగరం శివారు హనుమంతు బాయిలర్ షాప్ ఆధ్వర్యంలో రాజమండ్రి వెంకటేశ్వర యాచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్మాబ్) శుక్రవారం సాయంత్రం ఉచిత చికెన్డ ఎగ్ మేళ నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు, కిర్లంపూడి హై స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ ఆళ్ల బాబులు, వార్డ్ మెంబర్లు సరిసే శివ, ఆళ్ల శ్రీమన్నారాయణ మరియు పామాయిల్ రామకృష్ణ వెలుగు ఏపీఎం ఎస్. వేదకుమారి, సిసి బుల్లియ నిర్వాహకులు కంటిపూడి సురేష్,ఎన్. విజయభాస్కర్, మట్ట గంగాధరం చేతుల మీదుగా గ్రామస్తులకు చికెన్ ఫ్రై ఉడకబెట్టిన ఎగ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ,చిల్లంగి, జగపతినగరం, సింహాద్రిపురం గ్రామాల నుండి కాక ఇతర గ్రామాల నుండి కూడా సంఖ్యలో గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం(విజయ సారథి):జిల్లాలో ఎంఎస్ఎంఈ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 55వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని నిర్వహించారు.- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను ఆయా శాఖల అధికారులు అన్ని రకాలుగా ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేయాలని, వారు పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 2020-23 మరియు 2023- 27 పాలసీలో 18 యూనిట్లకుగాను 125 లక్షల 50 వేల 287 రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. పీఎంఈజీపీ పథకము ద్వారా రుణం మంజూరు అయిన యూనిట్లకు, రుణం మంజూరులో జాప్యము లేకుండా చేయాలన్నారు. అదేవిధంగా స్టాండప్ ఇండియా పథకం కింద లబ్ధిదారులకు రుణాలు తొందరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను ఆదేశించారు.

విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను అధికారులు గుర్తించి వారికి శిక్షణ మరియు రుణం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. ఈ సర్వేకు జిల్లా అధికారులందరూ సహకరించాలని, సర్వే వల్ల కలిగే ఉపయోగాలని తెలిపే కరపత్రికను జిల్లా అధికారులందరూ వాట్సప్ ద్వారా అందరికీ చేరేలా చూడాలని ఆదేశించారు.- ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జీఎం.శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఏపీపీసీబీ ఈఈ మునిప్రసాద్, డిటిసి వీర్రాజు, ఫ్యాక్టరీ అసిస్టెంట్ చీఫ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎస్డబ్ల్యుడి డిడి రాధిక, ఎల్డిఎం నర్సింగరావు, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, ఫ్యాఫ్సి ప్రతినిధి రంగారెడ్డి, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి చిన్న వెంకటేష్, ఆయా శాఖల అధికారులు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ అందించిన చంద్రబాబుకు ధన్యవాదాలు: మంత్రి టీజీ భరత్



కర్నూలు(విజయ సారథి):అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బడ్జెట్‌పై మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. సూపర్ సిక్స్ హామీలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. అన్ని శాఖలకు ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించారని చెప్పారు. ప్రధానంగా ఇండస్ట్రీయల్ డిపార్ట్‌మెంట్‌కు రూ. 3,156 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం అందించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం దిశగా ముందుకు తీసుకువెళుతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేయడంతోపాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ రూపకల్పనలో సీఎం చంద్రబాబు దార్శనికత స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.

## ఘనంగా శ్రీ చైతన్య స్కూల్ లో నేషనల్ సైన్స్ డే

జగ్గంపేట(విజయ సారథి): జగ్గంపేట శ్రీ చైతన్య స్కూల్ నందు శుక్రవారం నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, రాజమండ్రి శ్రీ చైతన్య జోనల్ ఏజీఎం ఎంవి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రామానుజం వంటి మహానీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు .స్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రాజెక్టులు అందర్నీ ఆకట్టుకున్నాయని వారు ప్రశంసించారు. బెస్ట్ ప్రాజెక్ట్స్ తాయారు చేసిన విద్యార్థిని విద్యార్థుల కు సబ్జెక్ట వారీగా మొదటి,ధ్వితీయ మ6రియు తృతీయ బహుమతులను ప్రధానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, జగ్గంపేట శ్రీ చైతన్య ప్రిన్సిపల్ జి. శ్రీనివాస్ ,డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జ్ దుర్గాప్రసాద్, ఏవో సత్యనారాయణ స్కూల్ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## బిసి బాలుర వసతిగృహంలో కనీస సౌకర్యాలు కల్పించాలి



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం బీసీ హాస్టల్ లో మరుగుదొడ్లు ,త్రాగునీరు వంటి కనీస సౌకర్యాలు సక్రమంగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల కార్యదర్శి రాజు, అధ్యక్షుడు చిన్న ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా మారుమూల ప్రాంతాల నుండి తల్లిదండ్రులను, వారి ప్రాంతాలను వదిలి విద్యార్థ లు విద్యను అభ్యసించడానికి ఇక్కడికి వస్తారు. కావున విద్యార్థుల స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే సౌకర్యా చర్యలు చేపట్టా లని లేనిచో పెద్ద ఎత్తు న ఆందోళనలు నిర్వహిస్తామని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కే. చిన్న, మండల కార్యదర్శి ఎం.రాజు పట్టణ నాయకులు డి. వెంకటేష్ , ఎం .మనోజ్, ఎం .మురళి, డి .మోహన్ ఆధ్వర్యంలో మండలం తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు.

## కృషి, పట్టుదల, శ్రమ ఉంటే ఏదైనా సాధించొచ్చు : బ్రహ్మనందం

హనుమకొండ,ఫిబ్రవరి28: కృషి, పట్టుదల, శ్రమ ఉంటే ఏదైనా సాధించొచ్చని సినీనటుడు డాక్టర్ కె.బ్రహ్మానందం అన్నారు. వరంగల్ నిట్లో స్ప్రింగ్ స్ప్రి 2025 ప్రారంభించి మాట్లాడారు. చాలా పేదరికం నుంచి ఎన్నో అడ్డంకులు, అవహేళనలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానన్నారు. లాల్ బహుదూర్ శాస్త్రి, డా. బీఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం ఎంతో కష్టపడి చదివారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. లెక్చరర్ గా చేసినప్పటికీ నాకంటూ గుర్తింపు తెచ్చుకోవాలని ఆలోచించగా సినిమాల్లో నటించే అవకాశం రాగా ఒక్కో అడుగు వేస్తూ ఒడిసి పట్టుకున్నానని తెలిపారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com